DATE: 03-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 246

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

గురువారం 03 మార్చి, 2022



మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను హత్య చేసేందుకు ప్లాన్ కుట్రను భగ్నం చేసిన పోలీసులు 2లో



మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సాజిద్ అరెస్ట్ పోక్సో చట్టం కింద కేసు నమోదు 2లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



### రష్యా దాడులతో ఉక్రెయిన్

# ఉక్కిరిబిక్కిరి

## వరుసగా ఏడోరోజూ కొనసాగిన దాడులు

## వెనక్కి తగ్గేదిలే అంటున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు

- ఇయు దేశాలు అండగానిలవాలని విజ్ఞప్తి
- తన కుటుంబాన్ని బంకర్లకు పంపిన రష్యా అధ్యక్షుడు
- ఉక్రెయిన్‌పై దాడిని ప్రపంచ దేశాలు వ్యతిరేకించాలి
- పుతిన్‌ను ఒంటరి చేసేలా చర్యలు ఉండాలి
- పుతిన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- రష్యా ఆర్థిక వ్యవస్థను స్థంభింపచేస్తాం
- అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరిక
- ఉక్రెయిన్‌పై వెంటనే దాడులను నిలిపివేయాలి
- యూఎన్‌జీఏలో తీర్మానం ఆమోదం

కీవ్,మార్చి2: వరుసగా ఏడోరోజు కూడా రష్యా-ఉక్రెయిన్ మధ్య భీకర దాడులు కొనసాగుతు న్నాయి. రష్యా ఉక్రెయిన్ మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఏడో రోజు కూడా రష్యా.. పొరుగు దేశం ఉక్రెయిన్‌పై తన దాడులను తీవ్రతరం చేసింది. చర్చలు ఫలించక పోవడంతో ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాలలో ఒకటైన రష్యా.. పొరుగు దేశం ఉక్రెయిన్‌పై తన దాడులను తీవ్రతరం చేసింది. మొదటి విడత చర్చలు ముగిసిన తర్వాత కీవ్ నగరంపై రష్యా క్షిపణుల వర్షం కురిపిస్తోంది. దాడులు తీవ్రతరం చేస్తున్న నేపథ్యంలో.. ఉక్రెయిన్ నుంచి ప్రమాదం పొంచి ఉన్న దృష్యా రష్యా అధ్యక్షుడు పుతిన్ సైతం తమ కుటుంబాన్ని ఐలాండ్ లోని బంకర్‌కు తరలించారు. అయితే.. రష్యా-ఉక్రెయిన్ మధ్య రెండోసారి చర్చలు జరగనున్నాయి. మొదటి విడత చర్చలు విఫలం అయిన నేపథ్యంలో రెండో దశ జరిగే చర్చలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పశ్చిమ దేశాలన్నీ చర్చలు సఫలం కావాలంటూ కోరుతున్నాయి. రష్యా దాడుల నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ సంచలన ప్రతిజ్ఞ చేశారు. ప్రాణాలు పోయినా సరే రష్యాకు లొంగేది లేదని స్పష్టం చేశారు. రష్యాకు తగిన గుణపాఠం నేర్పిస్తామంటూ పేర్కొన్నారు. రష్యా దాడులతో ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరవుతోంది. కీవ్‌పై పట్టు కోసం రష్యా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రష్యన్ బలగాలు కీవ్‌ను చుట్టుముడుతున్నాయి. సుమారు 64 కిలోమీటర్ల పొడవైన యుద్ధ ట్యాంకుల కాన్వాయ్ కీవ్‌లోకి ఎంటరైంది. కీవ్‌ను చుట్టుముట్టిన రష్యన్ బలగాలు బాంబుల వర్షం కురిపిస్తున్నాయి. మిస్సైల్స్, ఫిరంగులతో ఎటాక్స్ చేస్తున్నారు. తాజాగా 56 రాకెట్లు, 113 క్షిపణులను రష్యా ప్రయోగించింది. మునుపెన్నడూ లేని విధంగా ఈ సమయంలో పుతిన్ ప్రపంచం నుంచి చాలా ఒంటరిగా మారారని అమెరికా ప్రెసిడెంట్ బిడెన్ అన్నారు. యూరోపియన్ యూనియన్‌లోని దాదాపు 30 దేశాలు ప్రస్తుతం ఉక్రెయిన్‌తో ఉన్నాయని స్పష్టం చేశారు. యూరోపియన్ యూనియన్‌లో చేరతామంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ దరఖాస్తు చేసిన ఒకరోజులోనే యూరోపియన్ యూనియన్ అత్యవసర పార్లమెంట్ సమావేశం నిర్వహించి సభ్యత్వం ఇచ్చింది. ఈ సందర్భంగా మాట్లాడిన జెలెన్స్కీ ప్రపంచ దేశాలన్నీ ఉక్రెయిన్‌కు అండగా నిలవాలని కోరారు. రష్యా దాడుల్లో

- మిగతా 2లో

### ఖార్కివ్ నగరం నుంచి వెంటనే

# వెళ్లిపోండి

## భారతీయులకు భారత ఎంబసీ ఆదేశాలు

- ఆపరేషన్ గంగ మరింత వేగవంతం
- ఆయా దేశాల్లో పర్యవేక్షిస్తున్న మంత్రులు
- ఉక్రెయిన్ నుంచి కొనసాగుతున్న తరలింపు
- మరో ఐదు విమానాల్లో ఢిల్లీకి విద్యార్థులు
- స్వాగతం పలికి ధైర్యం నింపిన కేంద్రమంత్రి స్మృతి
- నవీన్ మృతదేహం తరలింపులో జాప్యం
- అసాధ్యంగా మారిన అక్కడి పరిస్థితులు
- కొడుకు కడసారి చూపుకోసం తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు
- గాయపడ్డ మరో విద్యార్థి ఆచూకీ కోసం సిఎం బొమ్మై యత్నాలు
- భారత విద్యార్థి నవీన్ మృతిపై రష్యా సంతాపం
- భారత ప్రజలకు సానుభూతి వ్యక్తం చేసిన దౌత్యవేత్త



న్యూఢిల్లీ,మార్చి2: రష్యా దాడుల నేపథ్యంలో ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ నగరం నుంచి వెంటనే, తక్షణమే వెళ్ళిపోవాలని భారతీయులను ఇండియన్ ఎంబసీ బుధవారం ఆదేశించింది. తాజాగా జారీ చేసిన అడ్వయిజరీలో ఖార్కివ్‌లో ఉన్న భారతీయులంతా తక్షణమే పెసోచిన్, బబయే, బెజ్లియుడోవికా లకు స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల్లోగా వెళ్ళిపోవాలని తెలిపింది.

- మిగతా 2లో



### ప్రభుత్వ పాఠశాల్లో

# ఆంగ్ల మాధ్యమం

## కేబినెట్‌కు పంపాలని సబ్ కమిటీ నిర్ణయం

## కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధి

## పేదలకు కూడా ఆంగ్ల మాధ్యమంలో చదివే ఛాన్స్

## మనఊరు- మనబడికోసం రూ. 7,289కోట్లు మంజూరు

హైదరాబాద్,మార్చి2:
రానున్న విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలన్నింటిలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలని కోరుతూ కేబినెట్‌కు పంపాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. ప్రభుత్వం విద్యా సంస్థల్లో ఆంగ్ల మాధ్యమం బోధనకు చేపట్టాల్సిన విధివిధానాలు, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణపై ఏర్పడిన మంత్రివర్గ ఉప సంఘం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన బుధవారం జరగ్గా.. కేటీఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే విధివిధానాలను రూపొందించాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఆంగ్ల మాధ్యమానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఆంగ్ల మాధ్యమంలో చేరే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా బైలింగువల్ విధానంలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను

- మిగతా 2లో

### ఫార్మా కంపెనీలకు హబ్‌గా

# తెలంగాణ

## దేశంలో సక్సెస్‌ఫుల్ స్టార్టప్ కంపెనీలకు అడ్రస్

- దేశంలో నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆర్‌బిఐ నివేదిక
- ఆత్మనిర్భర భారత్‌తో పెద్దగా ప్రయోజనం లేదు
- సీఐఐ సదస్సులో మంత్రి కేటీఆర్ వెల్లడి




హైదరాబాద్,మార్చి2:
తెలంగాణ అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తోందని మంత్రి కెటిఆర్ అన్నారు. ముఖ్యంగా ఫార్మా కంపెనీలకు హబ్‌గా మారిందన్నారు. కరోనా వ్యాక్సిన్ విషయం లోనూ హైదరాబాద్ భాగస్వామ్యం ఉందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ అధికా ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తెలంగాణలో మౌలిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. బేగంపేటలోని గ్రాండ్ కాకతీయలో నిర్వహించిన సీఐఐ సమావేశానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో సక్సెస్ ఫుల్ స్టార్ట్ అప్ అంటే తెలంగాణ రాష్ట్రం అని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్బీఐ నివేదిక ప్రకారం తెలంగాణ దేశంలో నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అని చెప్పుకొచ్చారు. కొత్త రాష్ట్రంలో ఎన్నో స్టార్టప్‌లో సక్సెస్ ఫుల్‌గా నడుస్తున్నాయన్నారు. టీఎస్ ఐ పాస్‌తో పరిశ్రమలకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నామని

- మిగతా 2లో

## ప్రజానాడి



# కేంద్ర ప్రభుత్వ గణాంకాల శాఖ వృద్ధి రేటు చూడండి

బండి సంజయ్, రేవంత్ రెడ్డి..ఇప్పటికైనా కళ్ళు తెరవండి..

రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లడం మానుకోండి

విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి..

అన్ని రంగాల అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



హైదారాబాద్ మార్చ్ 2 (ప్రజా మంటలు) : కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతున్న దని, దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా వెలుగొందుతున్నదని, వృద్ధి రేటులో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన స్థానంలో నిలిచిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ గణాంకాలను, వృద్ధి రేటును చూసి అయినా కళ్ళు తెరవాలని, అనవసరంగా రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లడం మాను కోవాలని వినోద్ కుమార్ సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఇష్టానుసారంగా నోరు పారేసుకోవడం మానుకోవాలని, విమర్శలు చేస్తే అవి నిర్మాణాత్మకంగా ఉండాలని వినోద్ కుమార్ వారికి సూచించారు. ప్రజా

- మిగతా 5లో

### రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

# తెరాస ప్రభుత్వ లక్ష్యం

## సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



ధర్మపురి మార్చి 2 (ప్రజా మంటలు) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించే కార్య క్రమాలు చేస్తున్నదని, గత ప్రభుత్వాల హయంలో వివక్షకు గురైన విద్యా రంగంలో ప్రక్షాళన, సమూల మార్పుల కై మన ఊరు -మన బడి కార్యక్రమం చేపట్టారని, ఇది అందరి బాధ్యతగా విజయ వంతం చేయాలని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు నిచ్చారు.

- మిగతా 5లో



## రష్యా దాడులతో ఉక్రెయిన్
# ఉక్కిరిబిక్కిరి

మొదటిపేజీ తరువాయి..

అమాయక పౌరులు, చిన్నారులు చనిపోతు న్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈయూ సైతం రష్యా మీడియాపై నిషేధం విధించింది. దీంతోపాటు ఈ యుద్ధంపై అంతర్జాతీయ న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. 7, 8 వ తేదీలల్లో విచారణ చేయనుంది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సైతం ప్రత్యేక సమావేశం నిర్వహించి యుద్ధాన్ని ఆపడానికి అన్ని చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విషయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ పేర్కొంది. ఇదిలాఉంటే.. ఉక్రెయిన్‌పై దాడి చేస్తున్న రష్యాను ఇరుకున పెట్టేందుకు అమెరికా, దాని మిత్రదేశాలు మరిన్ని ఆంక్షలను విధిస్తున్నాయి. రష్యాకు చెందిన మరో 26 మందిపై ఐరోపా సమాఖ్య ఆంక్షలు విధించింది. వారిలో ఒలిగార్క్‌లు, సీనియర్ అధికారులు, పలు బీమా సంస్థలు ఉన్నాయి. మొత్తం ఇప్పటి వరకూ 680 మంది లక్ష్యంగా ఐరోపా సమాఖ్య ఆంక్షలను విధించింది. ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో రష్యాపై తమ ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక ఆంక్షలు విధించబోదని మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ స్పష్టంచేశారు. విదేశీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోమని పేర్కొన్నారు. అమెరికా గగనతలం నుంచి రష్యా విమానాల రాకపోకలపై నిషేధం విధించేందుకు అమెరికా ప్రభుత్వం ఆలోచిస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. ఐరోపా సమాఖ్య, కెనడా దేశాలు తమ గగనతలంపై నుంచి రష్యా విమానాలు రాకపోకలు సాగించకుండా నిషేధించిన తర్వాత యూఎస్ ఈ దిశగా యోచిస్తోంది. ÷ఎద్ధంలో పాల్గొనే ఆలోచన లేదని నాటో చీఫ్ స్పష్టంచేశారు. ఉక్రెయిన్ పై రష్యా దాడుల నేపథ్యంలో ఈ ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎయిర్ బేస్‌ను లక్ష్యంగా చేసుకుని రష్యా క్రూయిజ్ క్షిపణి దాడి చేయడంతో ఉక్రెయిన్ నగరమైన జైటోమిర్‌లో నలుగురు వ్యక్తులు మరణించారని ఉక్రెయిన్ అంతర్గత మంత్రి సలహాదారు అంటోన్ గెరాష్చెంకో తన టెలిగ్రామ్ ఛానెల్‌లో తెలిపారు.

క్షిపణి ఇళ్లపై పడటంతో ఈ ఘటన చోటుచేసుకుంది. మరోవైపు క్రెయిన్ నుంచి భారతీయుల తరలింపు పక్రియను కేంద్ర ప్రభుత్వం ముమ్మరం చేసింది. భారతీయులతో మరో రెండు విమానాలు ఢిల్లీకి చేరుకున్నాయి. వారిని కేంద్ర మంత్రులు స్వాగతం పలికారు.

ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యలకు పుతిన్ భారీ మూల్యం చెల్లించు కోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. ప్రతి ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్షుడు కాంగ్రెస్‌లో వార్షిక ప్రసంగం చేస్తారు. స్థానిక కాలమానం ప్రకారం.. మంగళవారం రాత్రి క్యాపిటల్ హిల్‌లో బైడెన్ ప్రసంగించారు. పుతిన్ పొరుగు దేశమైన ఉక్రెయిన్‌పై సైనిక చర్యలను ప్రకటించడం ద్వారా తప్పుగా అంచనా వేశారని, ఇందుకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. పుతిన్‌ను ప్రపంచం ఏకాకి చేయాలని బైడెన్ పిలుపు ఇచ్చారు. ఉక్రెయిన్‌లో ప్రతి భాగాన్ని కాపాడతామన్నారు. రష్యా ఆర్థిక వ్యవస్థను స్తంభింపచేస్తామన్నారు. అమెరికా గగనతలం నుంచి రష్యా విమానాల రాకపోకలపై నిషేధం విధించినట్లు తెలిపారు. ఉక్రెయిన్ తరపున అమెరికా సేనలు యుద్ధం చేయవని తెలిపారు. ఈ ఆదేశాల్లో స్వేచ్ఛా ప్రపంచపు పునాదులను కదిలించేందుకు యత్నించా రని అరోపించారు. నియంతలు దూకుడుగా వ్యవహరించినందుకు మూల్యం చెల్లించిన విషయాలను చరిత్రలో చూశామని, వారు మరింత గందరగోళానికి గురవుతారని అన్నారు. ఉక్రెయిన్‌కు మద్దతిస్తామని పునరుద్ఘా టించారు. అలాగే ఆర్థిక, సైనిక సహాయాన్ని అందిస్తామని వాగ్దానం చేశారు. అయితే రష్యాను ఎదుర్కొ నేందుకు అమెరికన్ దళాలను పంపే ఆలోచనలేదని అన్నారు. యూరోపియన్ యూనియన్ బలగాలను పంపనున్నట్లు తెలిపారు. పోలాండ్, రుమేనియా, లాట్వియా, లిథుమేనియా, ఎస్టోనియాతో సహా నాటో దేశాలను రక్షించడానికి అమెరికన్ సైన్యం, ఎయిర్ స్క్వాడ్రాన్‌లు, ఓడలను సమీకరిస్తామని అన్నారు. యునైటెడ్ స్టేట్స్‌తో పాటు తమ మిత్ర దేశాల ప్రతి అంగుళం భూభాగాన్ని కూడా రక్షించు కునేందుకు యత్నిస్తామని అన్నారు. అది నాటో భూభాగమని, తమ సామూహిక శక్తితో కూడుకున్నదని అన్నారు. రష్యా దాడి ఉద్దేశం ఉక్రెయిన్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయడం, నిర్మూలించడమేనని, అక్కడ మారణహోమం సృష్టిస్తున్నారని అన్నారు. ఉక్రెయిన్‌ను రష్యా బలహీనపర్చలేదని, ఉక్రెయిన్‌పై దాడులకు వ్లాదిమిర్ పుతిన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు దుర్మార్గమని మండిపడ్డారు. ఉక్రెయిన్‌ను రష్యా ముట్టడించినా.. ప్రజల మనసులు పుతిన్ గెలుచుకోలేరన్నారు. రష్యాలో ఆర్థిక సంక్షోభానికి పుతినే కారణమని జో బైడెన్ అన్నారు. కాగా బుధవారం రష్యా, ఉక్రెయిన్ మధ్య రెండో విడత చర్చలు జరగనున్నాయి. తొలి విడత చర్చల్లో ప్రాథమిక డిమాండ్లపై ఇరు దేశాలు పట్టు పట్టాయి. తక్షణమే యుద్ధాన్ని విరమించాలని, ప్రత్యేక విధానం ద్వారా తమను ఈయూలో చేర్చాలని ఉక్రెయిన్ కోరుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తోన్న సైనిక చర్యను ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాలు తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా రష్యా చేస్తున్న దాడులపై ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్‌లో ఉక్రెయిన్‌పై దాడిని నిలిపివేయాలని తీర్మానం చేశారు. ఉక్రెయిన్‌పై దాడిని ఖండించాలని చేసిన తీర్మానానికి మొత్తం 141 దేశాలు మద్దతు తెలిపాయి. ఇక ఐదు దేశాలు రష్యాకు మద్దతు ప్రకటించడం గమనార్హం.

## ఖార్కివ్ నగరం నుంచి వెంటనే
# వెళ్లిపోండి

మొదటిపేజీ తరువాయి..

రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన వారిని వేగంగా భారత్‌కు తరలిస్తున్నది. రాబోయే రోజుల్లో 31 విమానాల్లో తూర్పు యూరోపియన్ దేశంలో చిక్కుకుపోయిన 6300 మంది భారతీయులను తరలించనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఆపరేషన్ గంగాలో భాగంగా ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెడ్, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక విమానాలు నడుపనున్నాయి. ఇందుకోసం కేంద్రమంత్రులు ఆయా దేశాలకు చేరుకుని పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 2 నుంచి రొమేనియాలోని బుకారెస్ట్ నుంచి భారతీయులను తరలించేందుకు 21 విమానాలు నడవనున్నాయి. హంగేరిలోని బుడాపెస్ట్ నుంచి నాలుగు విమానాలు, పోలాండ్‌ని నుంచి నాలుగు, స్లోవేకియాలోని కోసీస్ నుంచి మరో విమానం నడువనున్నది. ఎయిర్ ఫోర్స్ బుకారెస్ట్ నుంచి భారతీయులను తరలించనున్నది. మొత్తం 31 విమానాలు 2–8వ తేదీ వరకు 6,300 మంది కంటే ఎక్కువ మందిని స్వదేశానికి తీసుకురాబోతున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైజ్ జెట్ విమానాల్లో 180 మంది ప్రయాణించే సామర్థ్యం ఉన్నది. ఎయిర్ ఇండియా 250, ఇండిగో 216 మందిని తరలించే సామర్థ్యం ఉన్నది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఏడు, స్పైస్‌జెట్ 4, ఎయిర్ ఇండియా ఏడు, ఇండిగో 12 విమానాల్లో ప్రజలను తరలించనున్నది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఇండియా బుకారెస్ట్ నుంచి, ఇండిగో బుకారెస్ట్, బుడాపెస్ట్,పోలండ్ నుంచి నాలుగు చొప్పున విమానాలను నడుపుతున్నది. స్పైస్‌జెట్ బుకారెస్ట్ నుంచి 2, బుడాపెస్ట్ నుంచి ఒకటి, స్లోవేకియాలోని కోసీస్ నుంచి మరో విమానంలో భారతీయులను తరలించేందుకు ఏర్పాట్లు చేసింది. ఉక్రెయిన్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన ఖార్కివ్‌లో పరిస్థితి క్లిష్టంగా మారింది. రష్యా సైన్యం నిరంతరం ఈ నగరాన్ని లక్ష్యంగా చేసుకుంటోంది. ఇదిలావుండగా, ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం గంట వ్యవధిలో రెండవ సలహాను జారీ చేసింది.

అక్కడ నివసిస్తున్న భారతీయ పౌరులు వెంటనే ఖార్కివ్ వదిలివేయాలని కోరింది. రైళ్లు, బస్సులు దొరకని, రైల్వే స్టేషన్‌లో ఉన్న విద్యార్థులందరూ కాలినడకన పెసోచిన్, బాబాయే, బెజ్లియుడోవ్కాకు చేరుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఫిబ్రవరి 26 నుంచి ఇప్పటి వరకు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను కేంద్ర ప్రభుత్వం 9 విమానాల్లో తరలించింది. ఆపరేషన్ గంగా కింద గత 24 గంటల్లో ఆరు విమానాలు భారత్‌కు బయలుదేరాయని విదేశాంగ మంత్రి జైశంకర్ బుధవారం తెలిపారు. డియాకు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. భారత విద్యార్థి నవీన్ మృతదేహం తరలింపుపై ఎలాంటి స్పష్టతా కానరావడం లేదు. అక్కడి ఎంబసీ అధికారులు ఇందుకోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఉక్రెయిన్ పై రష్యా దాడుల్లో అటు సైన్యంతో పాటు ఇటు పౌరులు కూడా ప్రాణాలు విడుస్తున్నారు. కర్ణాటకకు చెందిన నవీన్ అనే వైద్య విద్యార్థి ఉక్రెయిన్ లోని ఖర్కీవ్‌లో చనిపోయిన సంగతి తెలిసిందే. దీంతో మిగతా విద్యార్థుల తల్లిదండ్రుల్లోనూ ఆందోళన నెలకొంది. అయితే నవీన్ మృతదేహం భారత్‌కు తరలింపుపై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నవీన్ డెడ్ బాడీని తరలించడం కష్టమని ఉక్రెయిన్ అధికారులు భారత ఎంబసీకి చెప్పినట్లు సమాచారం. మరో వైపు నవీన్ తల్లిదండ్రులు మృతదేహం కోసం ఎదురుచూస్తున్నారు. తన కొడుకు చివరి చూపు కోసం తపిస్తున్నారు. మృతదేహాన్ని తమకు అప్పగించాలని కోరుతున్నారు నవీన్ తండ్రి శేఖరప్ప జ్ఞానగౌడర్ . కర్ణాటక ప్రభుత్వం కూడా నవీన్ మృతదేహం తరలింపునకు ప్రయత్నాలు చేస్తోంది. ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ సిటీపై రష్యా బలగాలు జరుపుతున్న దాడిలో గాయపడిన హవేరి జిల్లా విద్యార్థి ఆచూకీ తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై బుధవారంనాడు తెలిపారు. ఖార్కివ్ నగరంపై మంగళవారం రష్యా సైనం జరిపిన క్షిపణి దాడిలో 22 ఏళ్ల శేఖరప్ప గ్యానగౌడర్ నవీన్ ప్రాణాలు కోల్పోవడం ఇప్పటికే కర్ణాటకలో విషాదం నిపింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక దాడి మొదలు పెట్టినప్పటి నుంచి అక్కడి భారతీయులు మరణించడం తొలిసారి. కాగా, ఇదే దాడిలో హవరే జిల్లా విద్యార్థి గాయపడిన విషయంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. అతను సురక్షితంగానే ఉన్నట్టు ఒక సమాచారం ఉండగా, గాయపడినట్టు మరో సమాచారం ఉందని, ధ్రువీకరణ కోసం వేచిచూస్తున్నామని చెప్పారు. ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. రష్యా చేసిన దాడిలో ఖార్కీవ్‌లో చదువుకుంటున్న భారతీయ మెడికల్ విద్యార్థి నవీన్ శేఖరప్ప మృతి పట్ల విచారణ చేపట్టనున్నట్లు రష్యా తెలిపింది. రష్యా దౌత్యవేత్త డెన్నిస్ అలిపోవ్ ఈ విషయాన్ని చెప్పారు. ఖార్కివ్ నేషనల్ మెడికల్ యూనివర్సిటీలో నవీన్ నాలుగో సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. బంకర్లలో తలదాచుకున్న నవీన్ ఆహారం కోసం బయటకు వెళ్లాడు. ఆ సమయంలో మిస్సైల్ దాడి జరగడంతో నవీన్ మృతిచెందాడు. షాపు బయట క్యూలైన్‌లో నిలుచుకున్న సమయంలో అటాక్ జరిగింది. సమీపంలో ఉన్న ప్రభుత్వ బిల్డింగ్‌ను పేల్చిన సమయంలో ఈ ఘటన జరిగింది. నవీన్ శేఖరప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి చెబుతున్నాని, ఈ విషాదం పట్ల భారత ప్రజలకు కూడా సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు అలిపోవ్ తెలిపారు. భారత ప్రజల క్షేమం కోసం ఏదైనా చేయడానికి రష్యా సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఖార్కివ్‌తో పాటు యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తరలించాలని రష్యా, ఉక్రెయిన్ రాయబారుల్ని ఇండియా కోరింది.



## ప్రభుత్వ పాఠశాల్లో
# ఆంగ్ల మాధ్యమం

మొదటిపేజీ తరువాయి..

ముద్రించాలని సూచించింది. ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని అధికారులను మంత్రి వర్గ ఉప సంఘం అదేశించింది. విద్యార్థులకు ఆంగ్లంలో ప్రత్యేక మెళకువలను నేర్పేందుకు అవసరమైతే టీ–సాట్ ద్వారా ప్రత్యేక కోర్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 'మన ఊరు %––% మన బడి' కార్యక్రమంలో డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నందున ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించింది.ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం ద్వారా భవిష్యత్‌లో ప్రవేశాల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టడం తల్లి దండ్రుల ఆశయాలను, ఆకాంక్షలను సాకారం చేసే నిర్ణయంగా భావించాలని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు సంబంధించి ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలపై మంత్రి వర్గ ఉప సంఘం విస్తృత స్థాయిలో చర్చించింది. ఈ విషయంలో మరొక సారి సమావేశమై తుది నిర్ణయం తీసుకోవాలని కమిటీ అభిప్రాయపడింది. సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, క్రిస్టినా జెడ్ చొంగ్తు, దివ్య, ఉమర్ జలీల్, దేవసేన తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీలకు హబ్‌గా
# తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. విభజన సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నా.. మౌలిక వసతుల్లో ముందుకు దూసుకెళ్తున్నామన్నారు. అగ్రి ఉత్పత్తులు కూడా రాష్ట్రంలో బాగా పెరిగాయని ఆయన అన్నారు. రైతులకు సాయం అందించేందుకు రైతుబంధు తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కూడా రాష్ట్రంలో వేగంగా జరుగుతోందన్నారు. ఆత్మనిర్బర్ భారత్ ప్యాకేజితో చాలా మందికి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. ఇన్వెస్ట్ ఇండియా కూడా పరిశ్రమలకు మరింత సహకారం అందించాలన్నారు. సీఐఐ కూడా కేంద్రం దగ్గర గట్టిగా మాట్లాడి కొత్త పరిశ్రమలకు లబ్ది చేకూరేలా చూడాలని మంత్రి కేటీఆర్ కోరారు. టిఆర్ఎస్ ఏడున్నరేండ్ల పాలనలో




తలసరి ఆదాయం బాగా పెరిగిందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ. 2.78 లక్షలకు చేరిందన్నారు. పశ్చిమ బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్ర తర్వాత పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. 20 ఏండ్ల క్రితం హైదరాబాద్‌లో పెద్దగా కంపెనీలు లేవు. ఇప్పుడు హైదరాబాద్‌లో అనేక ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఉన్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆవిష్కరణలు, స్టార్టప్‌లను బాగా ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణలో ఎన్నో స్టార్టప్‌లు వచ్చి విజయవంతంగా నడుస్తున్నాయి. తమ ప్రభుత్వం తెచ్చిన టీఎస్ ఐపాస్ బాగా విజయవంతమైందన్నారు. పరిశ్రమలకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. 500 మీటర్ల కంటే తక్కువ విస్తీర్ణం ఉన్న పరిశ్రమలకు సత్వర అనుమతి ఇస్తున్నామని చెప్పారు. మిషన్ భగీరథ పథకాన్ని కేంద్రంతో పాటు చాలా రాష్ట్రాలు కాపీ కొట్టాయని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టును మూడేండ్లలోనే పూర్తి చేశాం. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను ప్రతి ఎకరాకు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో కూడా తెలంగాణ అభివృద్ధి చెందిందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయన్నారు. పంజాబ్ కంటే అధికంగా వరి ధాన్యాన్ని పండించామని చెప్పారు. ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి కూడా రైతులకు లబ్ది చేసే చర్యలు తీసుకోలేదు. కానీ సీఎం కేసీఆర్ వ్యవసాయ పెట్టుబడి కోసం రైతుబంధు కింద సంవత్సరానికి రెండుసార్లు ఎకరాకు రూ. 5 వేల చొప్పున ఇస్తున్నారని తెలిపారు. గత ఏడేండ్లలో రాష్ట్రంలో పచ్చదనాన్ని 24 నుంచి 31 శాతానికి పెంచామని కేటీఆర్ పేర్కొన్నారు. భారత్ బయోటెక్ చైర్మన్ డాక్టర్ ఎల్ల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందని స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి అన్ని దేశాలకూ ఔషధాలు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. సీఐఐ సమావేశంలో డాక్టర్ కృష్ణ ఎల్ల పాల్గొని ప్రసంగించారు. భారత్ బయోటెక్.. పలు వ్యాధులకు వ్యాక్సిన్లు తెచ్చిందని కృష్ణ ఎల్ల పేర్కొన్నారు. వ్యాక్సిన్ల ఉత్పత్తికి తెలంగాణలో అన్ని వసతులు ఉన్నాయన్నారు. ఇతరుల కంటే ముందుగా వ్యాక్సిన్లు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనేక దేశాలకు సరైన సమయంలో కరోనా వ్యాక్సిన్లు ఇచ్చామని గుర్తు చేశారు. తెలంగాణ మెడికల్ హబ్‌గా మారిందన్నారు. తెలంగాణ నుంచి అన్ని దేశాలకూ ఔషధాలు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు కావాల్సిన దాన్ని గ్రహించి వెంటనే మార్కెట్‌లోకి తేవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలకు సహకరిస్తున్నాయి. ప్రపంచం మొత్తానికి ఆహారం అందించే శక్తి భారత్‌కు ఉందన్నారు. మన వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలి అని కృష్ణ ఎల్ల సూచించారు.

### మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను హత్య చేసేందుకు ప్లాన్
#### కుట్రను భగ్నం చేసిన పోలీసులు

హైదరాబాద్,మార్చి2: బిగ్ బ్రేకింగ్. వెరీ బిగ్‌బ్రేకింగ్.. ఏకంగా రాష్ట్ర కేబినెట్‌లోని ఓ మంత్రినే టార్గెట్ చేశారు. మర్డర్ చేసేందుకే స్కెచ్ వేశారు. హైదరాబాద్‌లో తీగ లాగితే ఢిల్లీలో డొంక కదులుతోంది. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హత్య కుట్రను ఛేదించారు హైదరాబాద్ పోలీసులు. సుపారీ గ్యాంగ్‌తో చంపేందుకు ప్లాన్ చేసినట్లు తేల్చారు. ఇందుకోసం



ఏకంగా 15 కోట్ల రూపాయల డీల్ కూడా సెట్ చేశారు. ఫరూక్ అనే వ్యక్తికి ఈ సుపారీ మొత్తాన్ని ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. అయితే అప్రూవర్‌గా మారిన ఫరూక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంచలనం బయటకు వచ్చింది. హత్య కుట్రపై పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ ప్లాన్‌లో భాగస్వాములైన నాగరాజు, యాదయ్య, విశ్వనాథ్‌ను నిన్న హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు పోలీసులు.. నాగరాజుపై గతంలోనూ పలు హత్య కేసులు ఉన్నట్లు గుర్తించారు..ఈ ముగ్గురు ఇచ్చిన సమాచారంతో హత్య కుట్రలో భాగస్వామి అయిన మున్నూరు రవిని ఢిల్లీలోని బీజేపీ నేత మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి క్వార్టర్‌లో అరెస్ట్ చేశారు పోలీసులు.

### మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సాజిద్ అరెస్ట్
#### ఫోక్సో చట్టం కింద కేసు నమోదు
#### అతనితో పాటు మరో ఇద్దరి అరెస్ట్

నిర్మల్,మార్చి2: బాలికపై అత్యాచారం కేసులో ఎల్లకేలకు పోలీసులు టిఆర్ఎస్ నేతను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు నిర్మల్ జిల్లా డీఎస్పీ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సాజిద్‌తో పాటు అతని కారు డ్రైవర్ జాఫర్, మధ్యవర్తి అనురాధను అదుపులోకి తీసుకున్నారు. గత నెల 26న బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు షేక్ సాజిద్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. షేక్ సాజిద్‌పై గతంలో పలుకేసులు ఉన్నాయి. అతనిపై రౌడీషీట్ తెరిచామని పేర్కొన్నారు. బాలిక కుటుంబానికి డబుల్ ఇల్లు ఇప్పిస్తానని చెప్పి నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సాజిద్ ఆమెపై అత్యాయారానికి ఒడిగట్టాడు. అయితే విమర్శలురావడంతో టీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రకటించారు. సాజిద్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తక్షణమే సస్పెన్షన్ అమల్లోకి వస్తుందన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మరోవైపు లైంగిక ఘటనను హేయమైన చర్యగా ఖండించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

# బిజెపిది అవగాహనా రాహిత్యం
## గవర్నర్ వ్యవస్థను రాజకీయం చేస్తున్నారు
## బండి సంజయ్‌కు అవాగాహన లేదన్న గుత్తా
## పికె వస్తే అంత భయమెందుకని ప్రశ్న

నల్లగొండ,మార్చి2: శాసనసభ సమావేశాలపై బీజేపీ అనవసర రాద్ధాంతం చేస్తున్నదని ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సమావేశాలకు గవర్నర్‌ను పిలవాలని చెబుతున్న బీజేపీ నాయకులు.. శాసనసభ ప్రొరోగ్ గురించి తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. నల్లగొండలోని తన నివాసంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ కుటిల యత్నాలు తిప్పికొడతామన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ అవగాహనా లేమితో మాట్లాడుతు న్నారని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం ఉండాలన్న రూలేమీ లేదన్నారు. పలు సందర్భాల్లో ఉమ్మడి శాసనసభకు గవర్నర్‌ను పిలువకుండానే సమావేశాలు నిర్వహించారని గుర్తుచేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులనే రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని చెప్పారు. గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్, బీజేపీలు నిర్వీర్యం చేశాయని, గవర్నర్ పాత్రను రాజకీయంగా పరిమితం చేశాయని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతికత వారికి లేదన్నారు. రాజకీయ లబ్దికే బీజేపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలకు గవర్నర్‌కు ప్రాధాన్యత లేదని చెప్పడం బీజేపీ నాయకుల అవగాహన రాహిత్యం అన్నారు. తమిళనాడులో బీజేపీకి ఘోర పరాభవం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఆపార్టీ దేశంలో నిక్రుష్ట విధానాలను అమలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో కేంద్రానికి ముందస్తు ఆలోచన లేదని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో అధికార దాహం తప్ప వేరే ఆలోచన లేదన్నారు. ప్రశాంత్ కిషోర్ దేశవ్యాప్తంగా రాజకీయ వ్యూహకర్తగా వ్యవహరించారని చెప్పారు. తెలంగాణలో పీకే వ్యూహాలపై జంకు ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో సుభిక్షమైన, సుస్థిర పరిపాలన కొనసాగితుందని చెప్పారు. ఉభయ జాతీయ పార్టీలు దేశ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. పార్టీ పరంగా ఎవరి సేవలు ఉపయోగించుకోవలనేది టీఆర్ఎస్ వ్యక్తిగత అంశమన్నారు. రష్యా– ఉక్రెయిన్ ల యుద్ధం నేపథ్యంలో అక్కడి భారతీయులను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు లేని నావలాగా సాగుతోంది.. ఎప్పుడు ఎటు



కొట్టుకుపోతుందో వారికే తెలియదు. బీజేపీకి అభ్యర్థులు లేరు.కాంగ్రెస్ పార్టీలో రోజూ తన్నులాటే. 2023లో అధికారంలోకి రావడం ఖాయమని ఎలా చెబుతారు. బీజేపీ ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థను పార్టీలాగే వాడుకుంటుందన్నారు.. బీజేపీ ప్రతీ అంశాన్ని రాజకీయ లబ్ది కోసం ఉపయోగించుకోవాలని చూస్తోందని గుత్తా సుఖేందర్ రెడ్డి విమర్శించారు.



## రామంచలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు..

**చిగురుమామిడి మార్చి 02 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని గుట్టపై మహా శివరాత్రి వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ గారుదాసు సతీష్ ఆధ్వర్యంలో మంళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు ఆదర్శ మిశ్రా, సాయి సుందర్ లు ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతన కాలం నాటి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటి మాధవి తిరుపతి,ఆలయ కమిటి చైర్మన్ గారుదాసు సతీష్ కుమార్, ఉప సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, నాయకులు కాసం తిరుపతి రెడ్డి, లోకిని ఆంజనేయులు, సిద్దెంకి రాజమల్లు, ఓరుగుల ఐలయ్య,నమిలికొండ సతీష్, కమిటీ సభ్యులు చల్లూరి నరేష్, రంజిత్, అనిల్, నవీన్, దాసరి రవి, బోయిని తిరుపతి, నాయిని తిరుపతి రావు, నాగార్జున్, వంటకాల తిరుపతి రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పైడిపెల్లి శ్రీనివాస్ గౌడ్, దొబ్బల బిక్షపతి, కయ్యం సురేష్, పైసా కనకయ్య, పైసా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తు చివరి తేదీ మార్చి 31

**జగిత్యాల మార్చ్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాజుల నాగరాజు బడుగు బలహీన వర్గాల వారికి మరియు వెనుకబడిన తరగతుల వారు తెలంగాణ ప్రభుత్వం బీసీల అభివృద్ధికై బీసీల ఉన్నత చదువులకై ఉద్దేశించిన మహాత్మ జ్యోతిబాపూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిందన్నారు. ఈ పథకానికి అర్హులైన బీసీలు, ఈబీసీలు విదేశాలలో ఉన్నత విద్యకై దరఖాస్తు చేసుకోవాలని నాగరాజు కోరారు. దీనికై మార్చి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు గడువు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఇందుకు ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, ప్యూర్ సైన్స్, అగ్రికల్చర్ సైన్స్ మెడిసిన్, నర్సింగ్, సోషల్ సైన్సెస్ లో డిగ్రీ పూర్తిచేసి 60 శాతానికి పైగా మార్కులు సాధించి ఉండాలి. వయస్సు 35 సంవత్సరాలు మించకూడదు. కుటుంబ ఆదాయం సంవత్సరానికి 5 లక్షల లోపు ఉన్న విద్యార్థులు అర్హులు. మరిన్ని వివరాలు telanganaepass.cgg.gov.in వెబ్సైట్ను సందర్శించాలని నాగరాజు తెలిపారు.

## రేకొండలో శ్రీవీరబ్రహ్మంగారి చరిత్ర

### కళ్లకు కట్టినట్లు చూపిన కాలజ్ఞాన తత్వాలు

**చిగురుమామిడి మార్చ్ 02 (ప్రజామంటలు):** మహాశివరాత్రి ని పురస్కరించుకుని రేకొండ గ్రామ కళాకారుల ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కళాకారులు కలిసి రేకొండలో గల గౌరి శంకర ఆలయం వద్ద శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర



స్వామి వారి జీవిత చరిత్ర ప్రదర్శించారు. వీరబ్రహ్మం జన్మ రహస్యం, వారి మహిమలు, కాలజ్ఞాన తత్వాలు వేషాలు వేసుకుని కళ్లకు కట్టినట్లు చూపెట్టారు. ఈ కార్యక్రమంలో కళాకారుల కమిటీ జిల్లా కోశాధికారి బోల్ల కొమురయ్య, చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, స్థానిక సర్పంచ్ పిట్టల రజిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ చాడ మహిపాల్ రెడ్డి, ఎంపిటీసీ కొత్తూరి సంధ్య, సింగిల్ విండో డైరెక్టర్లు, చాడ శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ పిట్టల అంభయ్య జిల్లా నాయకులు చందవేని పర్శరాం, పెనుకుల తిరుపతి, కళాకారులు గట్టు మొగిలి, రాదరాపు సంపత్, మొగిలి బొందయ్య, జవ్వాజి రాములు, అన్నడి మల్లికార్జున రెడ్డి, ముంజపెల్లి సంపత్, పొలవేని సంపత్, కొమురయ్య, చంద్రారెడ్డి సంపత్ రెడ్డి శ్రీనివాస్, కుతుబుద్దీన్, సంపత్, వెంకటమల్లు, తిరుపతి, కిషన్, అఖిల్ రాజయ్య, వెంకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవం

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** స్థానిక మల్లన్న దేవాలయ ప్రాంగణములో శ్రీ జమదగ్ని రేణుక ఎల్లమ్మ, శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొని ఆలయ ప్రాంగణానికి



ప్రహరి గోడ నిర్మాణం కొరకు ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు ఆలయ కమిటీ కి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జమున లింగయ్య, వైస్ ఛైర్మన్ మేకల రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిద్ధి లింగం, జనగామ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మారబొయిన పాండు, భూలక్ష్మి నాగరాజు, బాల్దే కమలమ్మ, పెద్ది వెంకట నారాయణ గౌడ్, కర్రె శ్రీను, మంతిని శ్రీశైలం, జూకంటి లక్ష్మి శ్రీశైలం, సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, బనుక సిద్ధి రాజ్ యాదవ్, శోభన్ బోయిన శివ రాజు యాదవ్, బెడిదే మైశయ్య పాల్గొన్నారు. నిమ్మతి శ్రీనివాస్ రెడ్డి ఆలయ ప్రాంగణం గోడకు కావలసిన సిమెంట్ ఇస్తానని ఒప్పుకున్నారు.

## జగిత్యాల పట్టణ వర్తక సంఘాన్ని అభినందించిన మంత్రి ఈశ్వర్

**జగిత్యాల ప్రతినిధి మార్చి 02 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) నూతన కార్యవర్గాన్ని బుధవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందించారు. అధ్యక్షులుగా ఎన్నికైన అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ తో పాటు పాలక వర్గ సభ్యులు కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి వారిని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులతో పాటు ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, కోశాధికారి కప్పుల



శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గుడికందుల మహేష్, సహాయ కార్యదర్శి బోయినపల్లి ప్రశాంత్ రావులున్నారు.

# ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ ముఖ్యం

### - కొడిమ్యాల ఎస్సై కె. వెంకట్ రావు



**కొడిమ్యాల మార్చి 02 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో కొడిమ్యాల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె. వెంకట్ రావు ను బుధవారం రోజు కొందరు విలేఖరులు మర్యాద పూర్వకంగా కలిశారు.

కొడిమ్యాల కు చెందిన సైకాలజిస్ట్ నాంపెల్లి మల్లేశం సైకాలజిస్ట్ల 2022 డైరీని ఎస్సై వెంకట్ రావుకు అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎస్సై వెంకట్ రావు మాట్లాడుతూ.... కోవిడ్ నియంత్రణలో ఉన్నప్పటికీ పోలీసులకు ప్రజలు సహకరించాలని ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించాలని భౌతిక దూరం పాటించి, కోవిడ్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వ్యాపారస్తులు గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వ్యాపారవేత్తలకు సూచించారు. మోటార్ చట్టాన్ని అనుసరించి త్రిబుల్ డ్రైవింగ్ హెల్మెట్ లేని ప్రయాణం మద్యపానము సేవించి వాహనాన్ని నడపడం స్పీడ్ డ్రైవింగ్ మొదలగు వాటిపై కఠినంగా వ్యవహరిస్తామని అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు భూమి విషయంలో తగాదాలు ఉంటే పోలీస్ స్టేషన్ కు రాకూడదని కోర్టులో తేల్చుకోవాలని ప్రజలకు తెలిపారు. సీసీ కెమెరాలు లేని మండలాల చివరి గ్రామాలలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఒక్కొక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని సీసీ కెమెరాలు నేరాలు నియంత్రించడంలో చాలా ఉపయోగపడతాయని తెలిపారు. మండలంలోని ప్రజలను ప్రశాంతంగా నుంచి శాంతి భద్రతల పరిరక్షణ కోసమే విధులు నిర్వహిస్తామని ఈ విషయాలను అర్థం చేసుకొని ప్రజలు మాకు సహకరించాల్సిందిగా కోరారు. త్వరలోనే పూర్తి స్థాయి లో ప్రెస్ మీటింగ్ నిర్వహిస్తామని ఎస్సై వెంకట్ రావు తెలిపారు.

# జ్ఞాన సముపార్జనకు పుస్తకాలు దోహదపడతాయి

### మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ మార్చి 02 (ప్రజామంటలు):** జ్ఞాన సముపార్జనకు పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని, పుస్తకాలు చదవడం వల్ల నే ఎందరో గొప్ప వ్యక్తులు గా మారారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ బుక్ ఫేర్, తెలంగాణ బుక్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జ్యోతిరావు పూలే పార్క్ లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.... పుస్తకాలకు జీవం పోయాల్సిన అవసరం ఉందని అన్నారు. కవులు, కళాకారుల ఖిల్లా కరీంనగర్ జిల్లా అని తెలిపారు పుస్తకం సమాజాన్ని మార్చుతుందని పుస్తకాలు చదవడం వల్లనే ఎందరో వ్యక్తులు గొప్పవారు కాగాలిగారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుస్తక ప్రేమికుడని, వేల పుస్తకాలను చదవడం వల్లనే తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని అన్నారు. జిల్లాకు చెందిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పుస్తకాలు చదవడంతో పాటు అనేక పుస్తకాలు రాసారని ఆర్థికవేత్తగా అంతర్జాతీయంగా పేరు గడించారని తెలిపారు. డాక్టర్ సి.నారాయణరెడ్డి గొప్ప కవిగా గుర్తింపు తెచ్చుకున్నారని, పద్మ విభూషణ్ శ్రీభాష్యం విజయసారథి సంస్కృత పండితుడిగా, నలిమెల భాస్కర్ బహు భాషావేత్తగా గుర్తింపు పొందారని అన్నారు. పిల్లలు పుస్తకాలు చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు, గురుకుల పాఠశాలలకు విజ్ఞానం పెంపొందించే పుస్తకాలను పంపిణీ చేస్తామని మంత్రి అన్నారు. పుస్తక ప్రదర్శనలో 50 స్టాళ్లలో ఏర్పాటుచేసిన 20 వేల పుస్తకాలను విద్యార్థులు, మహిళలు, ప్రజలు తిలకించి తమకు నచ్చిన ఏదైనా ఒక పుస్తకం కొనుగోలు చేయాలని



మంత్రి సూచించారు.బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ఇంట్లో పుస్తకాలు ఉంటే ఇంటికి వెలుగు వస్తుందని అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ.... అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో భాగంగా వారం రోజుల పాటు మహిళా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ పుస్తకప్రియుడని, ఆయన ప్రోత్సాహం వల్లనే కరీంనగర్ లో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారని తెలిపారు. చదువుకుంటేనే పేదరికం నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు నని, చదువు వల్లనే గొప్ప స్థాయికి చేరుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ మిట్టల్, జిల్లా సంక్షేమ అధికారి పద్మావతి, డిఆర్డిఓ శ్రీలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జువేరియా, జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రావు, కార్పోరేటర్లు, సాహితీవేత్తలు, కవులు, రచయితలు, పుస్తక పియులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవోపేతంగా బుగ్గారం సాంబశివ రథోత్సవం

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**బుగ్గారం/జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని అడవుల్లో సాంబుని గుట్టకు కొలువై ఉన్న సంతాన యుక్త శ్రీ సాంబశివ నాగేశ్వర స్వామి రథోత్సవం బుధవారం అంగరంగవైభవంగా, అత్యంత వైభవోపేతంగా



జరిగింది. శివదీక్షా స్వాముల శివతాండవం, పేటతుల్లుల ఆటలు, శివశక్తుల పూనకం ఆటలు, చిన్నారుల కోలాహలం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను మంగళవారం రాత్రి బుగ్గారం లోని హనుమాన్ దేవాలయం నుండి ఊరేగింపుగా ఎదుర్కొని వచ్చి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. శివదీక్షా స్వాములు, భక్తులు చేసిన నాట్యం, కర్రలతో, కాగడాలతో చేసిన విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సోమవారం శ్రీహరి మౌన స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మాతలచే కుంకుమాపూజలు, 18కుండలాలతో గీతా హవన యజ్ఞం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవ వేడుకలు గత 3 రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బుగ్గారం గ్రామవాసి, ప్రముఖ విద్యావేత్త నక్క రాజు నిర్వహించిన 24 గంటల నిర్విరామ మహాసంకల్ప గాన స్వరాభిషేకం విజయవతమైంది. ప్రత్యేకంగా తయారు చేసిన 6ఫీట్ల శివ లింగం, 1800 దీపం జ్యోతులు వెలిగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బుగ్గారం హామాలీ సంఘం శ్రమ ధానంతో భక్తులందరికీ శుచి- రుచికరమైన అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి, నిర్వాహకులు కటుకూరి అంజయ్య, ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి మహాశివరాత్రి జాతర మహోత్సవ కార్యక్రమాలకు అనేక మంది కృషి చేశారు. శివదీక్షాపరులు, భక్తులు, అతిథులు, ప్రముఖులు, ఆలయ జాతర ఉత్సవాల నిర్వహణకు ధన, వస్తు రూపేణా విరాళాలు అందజేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రమణారావు, రమణారెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ-కిష్టయ్య, నాయకులు సంగి శేఖర్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి



మర్రిపెల్లి సత్యం, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, బుగ్గారం జడ్పిటిసి బాదినేని రాజేందర్, బుగ్గారం సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్, ఉప సర్పంచ్ చుక్క శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు సుద్దాల శరత్ చందర్, కేతి లచ్చయ్య, మాజీ ఎంపిటిసి నగునూరి రామగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దనవేని శంకర్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు మహేష్, మాజీ అధ్యక్షులు సీర్నేని మల్లేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దనవేని రాగన్న, వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, పొన్నం సత్తయ్య, పైడి గంగారాం, బోయినిపెల్లి కమలాకర్ రావు, ధమ్మ నర్సింగమ్, కోల రాజు, బుచ్చన్న, పొలంపెల్లి మల్లేశం, కూతురు పోచ మల్లు, దసర్థి పూర్ణచందర్, బొద్దుల లక్ష్మణ్, కళాపోషకులు, కళాకారులు బోయినిపెల్లి శ్రీధర్ రావు - రజిత రావు, గడ్డం రమేష్, మల్లిక్ తేజ, మహిపాల్, చిలువేరు శ్రవణ్, గుర్రాల శ్రీధర్, ఆత్రం రాజేష్, బలగూరి సందీప్ రావు, మల్లారం మహేష్, కాసుల సంతోష్, బొల్లం రమేష్, శ్రీనివాస్, సుధాకర్, సతీష్, నక్క స్వాతి, స్వరూప, వినీత, నక్క జితేందర్, నక్క పెద్దిరాజు, నక్క చంద్రమౌళి, ఏలేశ్వరం గౌరి శంకర్, జీవన్, కప్పల మల్లేశం, రామకృష్ణ గౌడ్, పూర్ణిమ లైట్స్, సౌండ్స్ చెనిగపాటి కృష్ణ, గంగం మల్లేశం, జగిత్యాల లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటి చైర్మన్ ఎనుగంటి అశోక్ రావు, ఆనంతుల విటలయ్య, శివనార్తి చిరంజీవి, పేరాల వెంకటేశ్వర్ రావు, శ్రీ గ్లోబల్ హై స్కూల్ సిబ్బంది, వివిధ హోదాల అధికారులు, కళాకారులు, కళాభిమానులు, ప్రముఖులు, భక్తులు తదితరులు హాజరయ్యారు. 24గంటల నిర్విరామ మహాసంకల్ప గాన స్వరాభిషేకం చేసిన నక్కరాజును ప్రత్యేకంగా అభినందించారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# మల్లికార్జున స్వామి ఆలయంలో శివరాత్రి

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** సిటీలోని భోలక్ పూర్ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. వందలాది మంది భక్తులు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివుడికి ప్రత్యేక అభిషేకం, తదితర పూజలు సంప్రదాయ బద్దంగా చేసినట్లు ఆలయ పండితులు తెలిపారు. కార్యక్రమంలో పండితులు రాజు, శివానందం, మహంకాళి ఆలయ పండితులు డా. వై. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## నెల్లుట్లలో ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు డా. తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు నెల్లుట్ల గ్రామంలో గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా యంపిపి ఫోరం జిల్లా అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పాల్గొని పండ్లు పంపిణీ చేసి, రాజన్న ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి, నెల్లుట్ల గ్రామ సమన్వయ సమితి అధ్యక్షులు జెన్నుతుల సుధీర్ రెడ్డి, ఎ.ఎం.సి. వైస్ చైర్మన్ ఆగ్గా రెడ్డి, డైరక్టర్ బూడిద రాజు, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు నల్ల అశోక్, మండల సంయుక్త కార్యదర్శి నల్ల కుమార్, గ్రామ యూత్ అధ్యక్షులు గోంగళ్ళ రాజు, మండల సోషల్ మీడియ ఉపాధ్యక్షులు నల్ల విజయ్, సతీష్, కమలాకర్, నవీన్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితి కోసం భూమి విరాళం ఇచ్చిన సర్పంచ్ తునికి నర్సయ్య

**కొడిమ్యాల మార్చి 02 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం లోని దమ్మయ్య పెట్ ను తెలంగాణ ప్రభుత్వం నిర్ణయంతో నూతన పంచాయతిగా పూర్వపు పంచాయతి గ్రామం అయిన తిర్మలాపూర్ నుండి వేరు చేసి ఏర్పాటు చేశారు.కానీ ఇప్పటికీ నూతనంగా ఏర్పాటు అయిన గ్రామపంచాయితీలకు ప్రభుత్వం ఎలాంటి భూమి



కేటాయించి నూతన భవనాలు నిర్మించలేదు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా దమ్మయ్యపేట గ్రామ సర్పంచ్ తునికి నర్సయ్య నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచయతికి బుధవారం సుమారు ఎనిమిది లక్షల విలువ కలిగిన 4 గుంటల తన సొంత భూమిని విరాళంగా ఇచ్చి గ్రామ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని మరొక్కసారి నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా దమ్మయ్యపేట గ్రామస్తులు సర్పంచ్ తునికి నర్సయ్యను ఘనంగా సన్మానించుకున్నారు.

## శ్రీ కొచ్చగుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి గంగుల

**కరీంనగర్ మార్చి 02 (ప్రజామంటలు):** కరీంనగర్ రూరల్ గ్రామం బొమ్మకల్ లో ఈ నెల 8వ తేదీ నుండి జరిగే శ్రీ కొచ్చగుట్ట మల్లిఖార్జున స్వామి తృతీయ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి గంగుల



కమలాకర్ మాట్లాడుతూ.... దక్షిణ భారత దేశంలో గుఙ్జపు అడుగులు గుర్తు కలిగియున్న స్వయంభూగా వెలిసిన ఏకైక మల్లన్న స్వామి క్షేత్రం అని అన్నారు. కొచ్చ గుట్ట మల్లిఖార్జున స్వామి ఆలయంగొప్ప చరిత్ర మహిమ గలదని, భక్తుల కోరికలుతీర్చి కొంగు బంగారంగా వెలిసిన స్వామి అని పేర్కొన్నారు. మానేరు నది తీరంలో బొమ్మకల్ గ్రామంలో 800 సంవత్సరాల పూర్వము గొఱ్ఱెలు మేపేందుకు వెళ్లిన యాదవులకు స్వామి వారు దర్శనం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాల్వ మల్లేశం, కాల్వ అశోక్, కాల్వ శ్రీధర్, శశిధర్ యాదవ్, జక్కుల సతీష్, భూస శంకర్, నూకల ప్రశాంత్, జక్కుల ప్రశాంత్, మెర్గవెని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లుట్ల నర్సింహా రావు రెండో వర్ధంతి సందర్భంగా కుమారుడు నెల్లుట్ల ప్రీతం, జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో నిరుపేదలకు చిన్న పిల్లలకు అన్నదానం






## మనో నిబ్బరంతో రష్యాకు
# చుక్కలు చూపుతున్న ఉక్రైన్ ప్రజలు !

ప్రపంచ అగ్ర దేశాలు ఎంత అనుకొంటే అంతే అన్నట్లుగా వ్యవహరించడం పరిపాటి అయింది. తమను కాదన్న వారిని ఏదో ఒక అగ్ర దేశం కంభాళించడం, మిగతా దేశాలు ఏవో కొన్ని ఆంక్షలు పెట్టి కల్లప్పగించి చూడడంతో సరిపోతుంది. కానీ ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్ లో, వియత్నాంలో ఆ అగ్రదేశాలు ఎదుర్కొన్నా దుస్థితే ఉక్రైన్ లో రష్యా ఎదుర్కొంటుంది. ఉక్రెయిన్‌పై దాడి ఇంత భయంకరంగా ఉంటుందని బహుషా రష్యా కూడా ఊహించి ఉండదు. ఒకటి రెండురోజుల్లో సునాయాసంగా ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవచ్చన్న పుతిన్ అంచనాలు తలకిందుల య్యాయి. వరుసగా ఏడు రోజుల తరవాత కూడా ఉక్రెయిన్ ఎదురుదాడి చేస్తూనే ఉంది. రష్యా సైనికులు వేలల్లో మరణిస్తున్నారు. ఈ క్రమంలో మెల్లగా ప్రపంచ దేశాలన్నీ ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి. అలాగే సైనిక సాయం అందించేందుకు ముందుకు వస్తున్నాయి. పరిస్థితులు చేజారుతాయన్న భయంతో ఆయా దేశాలు కొంత వెనకడుగు వేస్తున్నాయి. లేకపోతే ఈ పాటికి ఉక్రెయిన్‌కు మద్దతుగా అనేక దేశాలు యుద్ధరంగంలోకి దిగేవే. అలాగే ఆర్థిక ఆంక్షల కారణంగా రష్యా ఆర్థిక వ్యవస్థ కూడా కుదేలవుతోంది. అణుబాంబు బూచి చూపుతున్న పుతిన్ ..ప్రపంచంలో తన ప్రతిభను పూర్తిగా కోల్పోయారు. ఆయా దేశాలు ఇప్పుడు పుతిన్‌ను చూసి ఏవగించుకుంటున్నాయి.

పుతిన్ కూడా బహుశా యుద్ధం ఇంత దారుణంగా ఉంటుందని ఊహించి ఉండరు. ఒకటి రెండు రోజుల్లో ఉక్రెయిన్ దారికి వస్తుందని కదనరంగంలోకి దిగి ఉంటారు. కాకపోతే అంత ఈజీ కాదని ఇప్పుడు తెలిసి ఉంటుంది. మరోవైపు తమ లక్ష్యం పూర్తయ్యేదాకా సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని రష్యా ప్రకటించింది. మరో వైపు యూరోపియన్ యూనియన్‌లో సభ్యత్వం కోసం ఉక్రెయిన్ చేసిన అభ్యర్థనను ఇయు ఆమోదించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇయు పార్లమెంటునుద్దేశించి ప్రసంగిస్తూ, తమను ఒంటరి చేయొద్దని వేడుకున్నారు. ఉక్రెయిన్‌కు ఇయు సాయం కావాలని కోరారు. పశ్చిమ దేశాల వంచన పూరిత ఎత్తుగడలను ఒకవైపు రష్యా ఎత్తిచూపుతున్నా.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వైఖరిలో మార్పు రావడం లేదు. యూరోపియన్ యూనియన్ దేశాల మద్దతు లేకుండా తాము లేమని ఆయన ప్రకటించుకున్నారు. మంగళవారం ఇయు పార్లమెంటును ఉద్దేశించి వీడియో లింక్ ద్వారా జెలెన్‌స్కీ ప్రసంగించారు. ఇయు లేకపోతే ఉక్రెయిన్ ఒంటరిగా మిగిలిపోతుంది. మీరు మాతో ఉన్నట్టు నిర్ధారించే చర్యలు చేపట్టండి. మమ్మల్ని ఒంటరిగా వదిలేయబోమని ధ్రువీకరించండి. మరణంపై జీవం, చీకటిపై వెలుగు విజయం సాధిస్తాయన్న విషయాన్ని ఐరోపియన్లుగా రుజువు చేయండి. ఉక్రెయిన్ వైభవాన్ని కాపాడండని ఆయన కోరారు. మరో వైపు రెండవ దఫా శాంతి చర్చలు గురువారం నిర్వహించేందుకు రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులు సిద్ధమవుతున్నారు. అణు యుద్ధం వచ్చే ప్రమాదముందని, దీనిని ఎదుర్కొనేందుకు అణు దళాలు అప్రమత్తంగా ఉండాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశించారు. ఇకపోతే పుతిన్ మరింత పట్టుదలగా ఉక్రెయిన్‌ను దెబ్బతీయాలని చూస్తున్నారు. పౌరులు చనిపోతున్నా పెద్దగా పట్టించుకోవడం లేదు. 40 మైళ్ల పొడవునా రష్యన్ యుద్ధట్యాంకులతో కూడిన భారీ వాహన శ్రేణి ఖర్కివ్‌కు ఉత్తర దిశగా దూసుకొస్తున్నట్టు శాటిలైట్ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రష్యన్ బలగాలే ఈ క్షిపణి దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ ప్రకటిం చింది. అందుకే ప్రధాన నగరాలను స్వాధీనం చేసుకునే క్రమంలో వరుస రాకెట్ దాడులు, పేలుళ్లతో ఉక్రెయిన్ రగులుతోంది. పశ్చిమ దేశాల నుంచి పొంచివున్న ప్రమాదాలను



తిప్పికొట్టే క్రమంలో తనను తాను రక్షించుకునేందుకు అవసరమైన ప్రధాన లక్ష్యాన్ని చేరుకునేవరకూ ఉక్రెయిన్‌లో చేపట్టిన ప్రత్యేక సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని రష్యా రక్షణ శాఖ మంత్రి సెర్జారు షోయిగు తెలిపారు. పశ్చిమ దేశాల నుంచి పొంచివున్న సైనిక పరమైన ముప్పు నుంచి రక్షించు కోవడమే రష్యా ముందున్న ప్రధానలక్ష్యం. మా దేశంపై పోరాడేందుకు పశ్చిమ దేశాలు ఉక్రెయిన్ ప్రజానీకాన్ని పావుగా వాడుకోవాలని చూస్తున్నాయి. ఈ దుర్మార్గాన్ని సహించం. ఈ ముప్పును తిప్పికొట్టేదాకా ఆపరేషన్ కొనసాగుతుందని షోయిగు తెలిపారు.

రక్షణ శిబిరాలను లక్ష్యంగా చేసుకొని మాత్రమే తమ ఆపరేషన్ కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. అది కూడా అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలున్న శిబిరాలేనని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉక్రెయిన్‌లో సైనిక ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేయాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రాస్ పిలుపునిచ్చారు. ఉక్రెయిన్ సంక్షోభంపై ఐరాస అత్యవసర ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఉక్రెయిన్‌లో తక్షణమే యుద్ధాన్ని నిలిపేయాలి. వాయు, భూమి, నావికా త్రివిధాలుగా ఉక్రెయిన్ అంతటా సైనిక ఆపరేషన్లు విస్తరిస్తున్నాయి. వీటిని తక్షణమే ఆపేయాలని ఆయన కోరారు. జరిగిందేదో జరిగి పోయింది. సైనికులందరూ వారివారి శిబిరాలకు వెళ్లిపోవాలి. నాయకులు శాంతిమార్గం పట్టాలి. పౌరులను కచ్చితంగా పరిరక్షించాలని గుటెర్రాస్ నొక్కి చెప్పారు. రష్యా అణ్వాయుధ బలగాలను హైఅలర్ట్ చేసిందనీ, అణ్వాయుధాలు వినియోగించడం వల్ల జరిగేదేదీ న్యాయం కాబోదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే అమెరికా – రష్యా దౌత్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. ఐక్యరాజ్యసమితి మిషన్‌లో భాగంగా న్యూయార్క్‌లో సేవలందిస్తున్న 12 మంది రష్యా దౌత్యవేత్తలను అమెరికా బహిష్కరించింది. మార్చి 7వ తేదీలోగా తమను దేశం విడిచి వెళ్లాల్సిందిగా అమెరికా అధికారులు ఆదేశాలు జారీ చేశారని రష్యా దౌత్య ప్రతినిధి వాస్సిలీ నెబెంజియా తెలిపారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న సైనిక ఆపరేషన్లలో చోటుచేసుకునే యుద్ధ నేరాలపై దర్యాప్తు చేపడతామని అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం(ఐసిసి) ప్రకటించింది. ఉక్రెయిన్ ను కక్షిదారుగా చేర్చకుండానే తామే వీలైనంత త్వరగా దర్యాప్తును ప్రారంభిస్తామని ఐసిసి దర్యాప్తు అధికారి కరీం ఖాన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ నుంచి పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళుతున్నారు. భారత్ తమ పౌరులను క్షేమంగా తీసుకుని వచ్చే కార్యక్రమం కొనసాగి స్తోంది. దేశ రాజధాని కీవ్‌లో జరిగిన పేలుళ్లలో టివి టవర్ దెబ్బతిందని, ఆర్గురు పౌరులు చనిపోయారని రష్యన్ టెలివిజన్ తెలిపింది. ఖర్కివ్‌పై జరిగిన క్షిపణి దాడుల్లో పలు ప్రభుత్వ భవనాలు, వాహనాలు ధ్వంసమయ్యాయి. ఒక చిన్నారి సహా ఎనిమిదిమంది పౌరులు, 70 మంది దాకా సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. మరో పేలుడు ఘటనలో కర్ణాటక విద్యార్థి ఒకరు చనిపోయినట్లు భారత విదేశాంగ శాఖ మంగళవారం ధ్రువీకరించింది. ఎనిమిందిమంది పౌరులు మరణించారని తెలిపింది. స్థానిక ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశించింది. గత గురువారం రష్యా సైనిక ఆపరేషన్ చేపట్టిననాటి నుంచి ఇప్పటి వరకూ 352 మంది పౌరులు చనిపోయారని, వీరిలో 14 మంది చిన్నారులు ఉన్నారని ఉక్రెయిన్ ప్రభుత్వం తెలిపింది. మొత్తంగా ఈ యుద్ధం రష్యాకు కూడా తీరని భారాన్ని మోపుతుందనడంలో సందేహం లేదు. ఇది విస్తరించకుండా ఇరు దేశాలు సంయమనంతో చర్చల ప్రక్రియను ఫలప్రదంగా ముగించడం మేలు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# అల్లరి పిల్ల అశ్విత

తానో సముద్రంలోని అల, పారే సెలయేరులా ఎప్పుడు చూసినా మాట్లాడుతుంటది గలగలా, లేకపోతే మౌనానికే మౌనవ్రతం నేర్పిస్తుందిలా, అశ్వితది మధ్య తరగతి కుటుంబం. డిగ్రీ వరకు చదువుకుంది.

ఓరోజు పేపర్ చదువుతుండగా అందులో ఇలా రాసి ఉంది. ఈరోజు "నల్లగొండలోని పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా" జరుగుతుంది. పదోతరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకున్న యువత ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉంది.

అశ్విత కూడా ఈ జాబ్ మేళా'కి వెళ్లి ఓ బహుళజాతి కంపెనీలో ఆఫీస్ సెలెక్ట్ అయింది. అశ్వితతోపాటు






మరికొందరు ఫీల్డ్ టెక్నీషియన్స్'గా, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్'గా సెలెక్ట్ అయ్యారు. మీ అందరికి వారం రోజులపాటు శిక్షణ ఇచ్చి జాబ్'లోకి తీసుకుంటామన్నారు.

మరునాడు అందరూ ఆఫీసులో కూర్చుని ఉండగా , ఆఫీస్ ఇంచార్జ్ వచ్చి, ఓ ఐదు నిమిషాల్లో సార్ వచ్చి మీకు శిక్షణ ఇస్తారు అని చెప్పారు. వెంటనే నల్గొండ బ్రాంచ్ ప్రొప్రైటర్ వెంకట్ రుద్ర సార్ వచ్చారు. మేం చేయబోయే ఫీల్డ్ గురించి , కంపెనీ గురించి, ఆఫీస్ గురించి చెప్పారు. ఆరు రోజుల శిక్షణ పూర్తి అయ్యింది. ఇంకా మిగిలింది ఒకే ఒక రోజు రేపు మీకో వ్యక్తి జీవిత ప్రయాణాన్ని ఆదర్శంగా చెప్పాలనుకుంటున్నాను . అలాగే తనని మీకు చూపిస్తాను మీరంతా రేపు తొందరగా రండి అన్నారు. అలాగే అంటూ అందరూ వెళ్లి పోయారు.

అందరూ చెప్పిన టైం కంటే ముందుగానే వచ్చారు. రుద్ర సర్ వచ్చారు. అందరినీ రోజులాగే విష్ చేసి, చూడండి మీకు నేను ఈరోజు ఓ వ్యక్తి గురించి చెప్తా అన్నాను కదా , వినడానికి మీరు రెడీగా ఉన్నారా? అనడిగారు. అందరూ ఆసక్తిగా సిద్దంగా ఉన్నామన్నారు.
మూడు సంవత్సరాల క్రితం ఇలాంటి జాబ్ మేళాలోనుండి ఓవ్యక్తి నా దగ్గరికొచ్చాడు. నేను అతన్ని ఇంటర్వ్యూ చేస్తూనే, తనని గమనించాను. తనపై తనకున్న నమ్మకం, ఏపనైనా చేయగలననే ఆత్మవిశ్వాసం, మాటలో నిజాయితీ, వీటన్నింటికీ మించి ఓపికతో కూడిన చిన్న చిరునవ్వు ఇది చాలు కదా అనిపించింది పైగా తనకి ఈ జాబ్ అవసరం అని చెప్పాడు.

ఇంతకుముందు ఎక్కడైనా పనిచేసిన అనుభవం ఉందా అనడిగాను. తను ఉంది సార్ నేను ఒక సంవత్సరం పాటు రోజుకి 300 ఇళ్ళకి పేపర్ వేసేవాడిని. ఇంట్లో పరిస్థితులు అనుకూలంగా లేక పదోతరగతితోనే నా చదువు ముగించానని , నాకో చెల్లి ఉంది తొమ్మిదో తరగతి చదువుతుంది, అమ్మ ఇంటిదగ్గరే కూరగాయలు అమ్ముతుంటుంది. నాన్నకి ఈమధ్య ఆరోగ్యం బాగుండటం లేదు. ఇంకేదో చెప్తుండగానే, నువ్వు ఈజాబ్'కి సెలెక్ట్ అయ్యావు. రేపటినుండి ఆఫీస్'కి రమ్మని చెప్పడంతో, తనెంతో సంతోషపడి ఈరోజే ఆఫీస్'కి వస్తానని తన స్నేహితులతో కలిసి వచ్చాడు.
అందరూ ఓ పది నిమిషాలు మాట్లాడుకొని ఆఫీస్ చూసి వెళ్ళొస్తా సార్ అంటున్న తనని పిలిచి అడిగా ఫ్రెండ్స్'ని ఎందుకు తీసుకొచ్చావని. తానేమన్నాడో తెలుసా...

సార్ నేనెవరో తెలియకుండానే నన్ను నా మాటలు విని నాకీ ఉద్యోగం ఇచ్చారు. నా గురించి మీకు పూర్తిగా తెలియాలంటే నా ఫ్రెండ్స్'ని మీకు చూపించాలనుకున్నా ... ఎందుకంటే "నీ స్నేహితుడెవరో చెప్పు నీగురించి నేను చెప్తా " అని ఓ సామెత అంటుంటారు కదా సార్ అని చిన్న చిరునవ్వు నవ్వాడు నామనసులో నాకు తెలియకుండానే మంచి అభిప్రాయం ఏర్పడింది తనపై

ఇచ్చిన వర్క్ కంప్లీట్ చేస్తూ, ఇటు నాదగ్గర అటు కస్టమర్ల దగ్గర మంచిపేరు తెచ్చుకున్నాడు. ఈ సంవత్సరంలో చెల్లి పెళ్లి చేయబోతున్నాడు. ఈరోజుల్లో డిగ్రీ, బిటెక్ చదివిన వారికే జాబ్ లేక ఖాళీగా ఎంతోమందిని మనం చూస్తూనే ఉంటాం. తన పనితనంతో నెలకి 12 నుంచి 15వేల జీతం తీసుకుంటున్నాడు., అంతలోనే ఆఫీస్ డోర్ ఎవరో ఓపెన్ చేసి రావచ్చా సార్, బిజీగా ఉన్నారా అంటూనే ఓవ్యక్తి సార్ పర్మిషన్'తో లోపలికి వచ్చాడు తానెవరో కాదు. ఇప్పటిదాకా మనం ఎవరిగురించైతే చెప్పుకుంటున్నామో తనే నరేష్ , అంటుండగానే అందరూ ఆశ్చర్యంగా చూస్తూ ఆనందంతో చప్పట్లవర్షం కురిపించేసారు.

అశ్విత ఆఫీస్'కు ప్రతి రోజూ వెళ్తోంది, అందరితో ప్రేమగా మాట్లాడుతుంది. కొన్ని రోజులకి నరేష్ వాళ్లింట్లో పండుగకి ఆఫీసులో అందరినీ భోజనాలకి ఆహ్వానించారు. అందరం కలిసి వెళ్లి తినొచ్చాము. రెండు నెలల తర్వాత తన చెల్లి పెళ్లి చేసాడు. చూస్తుండగానే సంవత్సరం దాటింది. దసరా పండగొచ్చింది స్టాఫ్ అందరికీ బోనస్ ఇచ్చారు. అంతా హ్యాపీ'గా ఉంది.

రుద్ర సార్'కి ఫోన్ వచ్చింది మాట్లాడుతూ హడావుడిగా ఆసుపత్రికి వెళ్ళారు . నరేష్ కడుపునొప్పితో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడని తెలిసి చూసొచ్చారంతా , అపెండిక్స్ ఆపరేషన్ చేసారు. రెస్ట్ అవసరం అని చెప్పారు డాక్టర్. కొన్నాళ్లకి నరేష్ మరియు వాళ్ళ అన్న ఇద్దరూ కలిసి బట్టలషాప్ పెట్టబోతున్నాం జాబ్ మానేయాలను కుంటున్నాను అని చెప్పగానే, నరేష్ వెళ్ళడం ఇష్టం లేకున్నా తనకి రెస్ట్ అవసరం అని ఓకె ఆల్ ది బెస్ట్ అని చెప్పి నీకు ఈ వర్క్ చేయాలని ఉంటే నీవెప్పుడు వచ్చినా ఈ జాబ్ ఇలాగే నీకోసం ఉంటుంది అని అన్నారు తను వెళ్ళేటప్పుడు.

పద్మజ్యోతి కమర్షియల్ కాంప్లెక్స్'లో బట్టలషాప్ ప్రారంభించారు. అది దినదినం అభివృద్ధి చెందుతున్న టైంలో పెళ్లి చేసుకున్నాడు, కుమారుడు కూడా జన్మించాడు తర్వాత ఓ కారు కూడా తీసుకున్నాడు. అంతా హ్యాపీ'గా సాగిపోతుంది జీవితం. బట్టలషాప్'కి తన జీవిత భాగస్వామిని యజమానురాలిని చేసి తాను మళ్ళీ పాత కంపెనీలో తన ఉద్యోగాన్ని రీస్టార్ట్ చేసాడు.

అనుకుంటే కానిది ఏమున్నది. దీనికి ఓ చిన్న ఉదాహరణే నరేష్ జీవిత ప్రయాణం

నాగులపాటి అశ్విని.
ఆర్జాలబావి, నల్లగొండ, 9505823460

# సర్వదేవతావ్రతల పూజలకు ఉద్దిష్టం ఫాల్గుణం..

శ్రీమహావిష్ణువుకు ఇష్టమైన మాసాల్లో ఫాల్గుణం ఒకటి. పూర్ణిమ తిథిలో చంద్రుడు పూర్వ ఫల్గుణి లేదా ఉత్తర ఫల్గుణి నక్షత్ర సమీపంలో సంచరిస్తే, ఆ మాసాన్ని 'ఫాల్గుణి'గా పరిగణిస్తారు. ప్రధానంగా విష్ణు ప్రీతికరం అంటోంది భాగవతం. చైత్రాది మాసాల క్రమంలో చిట్ట చివరిది ఫాల్గుణం. ఇంతకు ముందు పదకొండు నెలల్లో చేసిన దేవతా పూజలు, వ్రతాలు ఈ చివరి మాసంలో మరో సారి ఆచరించడం విశేషం. అందుకే సర్వ దేవతా వ్రత సమాహారంగా, సర్వవ్రత సింహావ లోకనంగా కనిపిస్తుంది ఫాల్గుణ మాసం.

ఫాల్గుణ మాసంలో ప్రతి తిథికీ ఒక ప్రత్యేకత ఉంది. ఫాల్గుణ శుద్ధ పాడ్యమి నుంచి పన్నెండు రోజులు పయోవ్రతం ఆచరించి మహా విష్ణువుకు క్షీరాన్నం నివేదిస్తే అభీష్ట సిద్ధి కలుగుతోందని భాగవత పురాణం వివరిస్తోంది. ఆదితి పయోవ్రతం ఆచరించి వామనుడిని పుత్రుడిగా పొందింది. విష్ణుపూజకు 'పయోవ్రతం' విశిష్టమైంది. దీన్ని శుద్ధ పాడ్యమి నాడు ప్రారంభించి పన్నెండు రోజుల పాటు కొనసాగిస్తారు. సమీపంలోని నదుల్లో స్నానమాచరించి, సూర్యుడికి అర్ఘ్యమిచ్చి, విష్ణువును షోడశోపచారాలతో పూజించి, పాలను నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. పయస్సు అంటే పాలు. అదితి ఈ వ్రతం ఫలితం వల్లే వామనుడు జన్మించాడట.

హరిహరసుతుడు అయ్యప్ప స్వామి, పాలకడలి నుంచి లక్ష్మీదేవి ఇదే మాసంలో జన్మించారు. ఇక మహాత్ములైన శ్రీకృష్ణ చైతన్యులు, రామకృష్ణ పరమహంస, స్వామి దయానంద సరస్వతిలు జననం కూడా ఈ మాసంలోనే జరిగింది. అర్జునుడి జన్మ నక్షత్రం కూడా ఇదే కాబట్టి 'ఫల్గుణ' అనే పేరుంది. కురు పాండవుల్లో కొందరు ఫాల్గుణ మాసంలో జన్మించినట్లు చెబుతారు. ఫాల్గుణ బహుళ అష్టమినాడు ధర్మరాజు, ఫాల్గుణ శుద్ధ త్రయోదశి రోజున భీముడు, దుర్యోధనుడు, దుశ్శాసనులు జన్మించినట్లు పురాణాలు తెలుపుతున్నాయి.

లక్ష్మీనారాయణులు, పార్వతీ పరమేశ్వరుల్ని శుద్ధ తదియనాడు పూజించి నైవేద్యం సమర్పిస్తారు. ఈ మాసంలో రెండు రోజులు వినాయకుణ్ని ఆరాధిస్తారు. శుక్ల పాడ్యమి, చతుర్థినాడు అవిఘ్న, పుత్ర గణపతి వ్రతాల్ని ఆచరిస్తారు. శుద్ధ ద్వాదశి పయోవ్రతానికి చివరిరోజు. ఈ రోజున నరసింహస్వామిని పూజిస్తారు.

దివ్యౌషధంగా భావించే ఉసిరిని శుద్ధ ఏకాదశినాడు పూజించి, ఆ చెట్టు వద్దనే 'అమలక ఏకాదశి' వ్రతం నిర్వర్తిస్తారు. దీన్ని 'అమృత ఏకాదశి' గా పరిగణిస్తారు. మదురైలోని మీనాక్షీ సుందరేశ్వరుల కల్యాణం రోజు ఇది. అందుకే శివపూజ చేస్తారు. వసంత పంచమి నుంచి ఫాల్గుణ పూర్ణిమ ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటుంది. కనువిందు చేస్తుంది.

చలి పూర్తిగా తగ్గదు. నులివెచ్చదనం ప్రాణానికి హాయి కలిగిస్తుంటుంది. ఫాల్గుణ మాసంలో భూమి నుంచి ఆవిర్భవించింది. ఫాల్గుణంలో గోదానం, ధనదానం, వస్త్రదానం, గోవిందుడికి ప్రీతి కలిగిస్తాయని శాస్త్రవచనం. అందుకే ఆ రోజున రామాయణాన్ని చదివి, సీతారాముల్ని కొలుస్తారు.

ఫాల్గుణ బహుళ ఏకాదశినాడు రావణ కుమారుడు ఇంద్రజిత్తు, లక్ష్మణుడు మధ్య ప్రారంభమైన సమరం త్రయోదశి దాకా కొనసాగింది. రావణ బ్రహ్మను శ్రీరాముడు అమావాస్య రోజు వధించాడు. బహుళ



అతి ముఖ్యమైంది వసంతోత్సవం. ఇది కాముని పండుగ, హోలికా పూర్ణిమ, కామ దహనం పేరుతో ప్రఖ్యాతి చెందింది. ఈ పర్వదినాన శివుడు, మన్మథుడు, కృష్ణుడు, లక్ష్మీదేవి పూజలందు కుంటారు. ఫాల్గుణ మాసంలో పూర్ణిమ రోజున హోళీ పండుగను నిర్వహిస్తుంటారు. ఈ పూర్ణిమ శక్తితో కూడినది. ఏ సంవత్సరమైనా పూర్ణిమ, ఉత్తర ఫల్గుణి కలిసి వస్తే ఆ రోజున మహాలక్ష్మిని షోడశోపచారాలతో ఆరాధించి లక్ష్మీ అష్టోత్తర శతనామాలు కనకధారా స్తోత్రాలను పారాయణం చేయడం మంచిది.
హోళి రోజున లక్ష్మీదేవిని ఆరాధిస్తే సమస్త శుభములు కలుగుతాయని పెద్దలవాక్కు. కొన్ని దక్షిణాది ఆలయాలలో ఫాల్గుణ పూర్ణిమను చాలా గొప్పగా చేస్తారు. ఫాల్గుణ బహుళ పాడ్యమినాడే రావణుడితో యుద్ధానికి వానర సైన్యాన్ని వెంటబెట్టుకొని శ్రీరాముడు లంకకు వెళ్లాడు. చవితినాడు 'సంకట గణేశ' వ్రతం ఆచరిస్తారు. బహుళ అష్టమి నాడు సీతాదేవి అమావాస్య నాడు పితృదేవతలకు పిండప్రదానం చేసి, అన్నదానం చేస్తారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## కొనసాగుతున్న ఆపరేషన్ గంగ

న్యూఢిల్లీ,మార్చి2 ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులను వెనక్కి తీసుకు వచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన విమానాలను రంగంలోకి దింపింది. హిండాన్ ఎయిర్ బేస్ నుంచి రొమేనియా, హంగేరికి రెండు ఐఏఎఫ్ విమానాలు బుధవారం ఉదయం బయలుదేరి వెళ్లాయి. ఏసీ–17 గ్లోబ్‌మాస్టర్ విమానం తెల్లవారుజామున 4 గంటలకు రొమేనియా బయలు దేరింది. ఉక్రెయిన్‌లో మానవ సహాయ చర్యలకు అవసరమైన సామగ్రిని కూడా ఇందులో పంపించారు. తిరుగు ప్రయాణంలో అక్కడి భారత విద్యార్థులను తీసుకురానున్నారు. ఈ రవాణా విమానం ద్వారా 300 మంది విద్యార్థులను ఒకేసారి తరలించవచ్చు. గడిచిన 24 గంటల్లో ఉక్రెయిన్ నుండి 1,377 మంది భారతీయులను తరలించినట్లు విదేశాంగ వ్యవహారాల మంత్రి జై శంకర్ బుధవారం తెలిపారు. గత 24 గంటల్లో ఆరు విమానాలు భారత్‌కు బయలుదేరాయని అన్నారు. మొదటి విమానం పోలాండ్ నుండి మొదటి విమానం టేకాఫ్ అయ్యిందని, మొత్తం 1377 మంది భారతీయులను తరలించినట్లు ఆయన ట్విటర్‌లో తెలిపారు. దీనిలో భాగంగా రెండు మూడురోజుల్లో మరో 26 విమానాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉక్రెయిన్ గగనతలాన్ని మూసివేయడంతో పశ్చిమ సరిహద్దులో ఉన్న రొమేనియా, హంగేరి, పోలాండ్, స్లోవాక్ రిపబ్లిక్ దేశాల విమానాశ్రయాలను వినియోగించుకుంటున్నట్లు వెల్లడించారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో భారతీయులెవరూ మిగలలేదని విదేశాంగ కార్యదర్శి హర్షవర్ధన్ ష్రింగ్లా తెలిపారు. 'ఆపరేషన్ గంగ' పేరుతో ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన పలువురు భారతీయ విద్యార్థులు, పౌరులను కేంద్రం తరలిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌లోని భారతీయుల కోసం వాయుసేన విమానాల్లో టెంట్లు, బ్లాంకెట్లను పంపిస్తున్నారు.
భారతీయులను తరలించేందుకు ఆపరేషన్ గంగాలో భాగంగా.. వాయుసేనకు చెందిన మరో మూడు రవాణా విమానాలు పోలండ్, హంగెరీ, రొమేనియాకు బుధవారం వెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే సీ–17 గ్లోబ్‌మాస్టర్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం తెల్లవారు జామున 4 గంటలకు పలు సామగ్రితో బయలుదేరి వెళ్లింది. వాయుసేన విమానాల్లో టెంట్లు, బ్లాంకెట్ల వంటి ఇతర సామగ్రిని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు విమానాలు హిందోన్ ఎయిర్‌బేస్ నుంచి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే క్రెయిన్‌లో చిక్కుకున్న ప్రజలకు భారతీయల కోసం నమ్కీన్ మూంగ్ దాల్, ఆలూ భుజియా.. పంపిస్తున్నామని అన్నారు. పోలాండ్ మీదుగా ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయుల కోసం మంగళవారం ఔషధాలు , ఇతర సహాయక సామగ్రిని మొదటి సరుకును పంపింది కేంద్ర ప్రభుత్వం. మందులే కాకుండా ఆహార పదార్థాలు కూడా పంపించారు. వైమానిక దళం అ–17 విమానం పంపిన వస్తువులలో నమ్కీన్ మూంగ్ దాల్, బంగాళాదుంప భుజియా కూడా ఉంది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం వల్ల లక్షలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. వేలాదిమంది మరణిస్తున్నారు. వేలాదిమంది భారతీయ విద్యార్థులు రష్యా సరిహద్దుల్లో చిక్కుకుని పోయారు. తూర్పు ఉక్రేయిన్ లోని సుమీ పట్టణంలో 500 మంది భారతీయ విద్యార్థులు చిక్కుకుపోయారు. రష్యా సరిహద్దులకు కేవలం రెండు గంటల్లో చేరుకునే దూరంలో ఉంది సుమీ పట్టణం. వెనువెంటనే తమను రష్యా గుండా స్వదేశానికి తరలించాలని భారత ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకుంటున్నారు. ఉక్రెయిన్ పశ్చిమ వైపునకు వెళ్లడానికి 20 గంటల ప్రయాణం చేయాల్సి ఉంది. ప్రస్తుత అననుకూల పరిస్థితుల్లో భారతీయ విద్యార్థులకు అలా ప్రయాణం చేయడం అసాధ్యం. అది క్షేమకరం కూడా కాదంటున్నారు. రష్యా క్షిపణి దాడుల్లో ధ్వంసమైన రైల్వే ట్రాకులు, లాండు మైన్లతో నిండి ఉన్న రహదారుల పై ప్రయాణం ప్రాణాంతకం. కనీసం రాజధాని కివీ వరకు ఇదే పరిస్థితి వుంది. భయంతో బిక్కుబిక్కు మంటూ సహాయం కోసం భారతీయ విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. ఉక్రెయిన్ పొరుగు దేశాలకు చేరుకున్న భారతీయ విద్యార్థులు, పౌరులను స్వదేశానికి వేగంగా తరలించేందుకు భారత ప్రభుత్వం ముమ్మర సన్నాహాలు చేసింది. ఆపరేషన్ గంగాలో భాగంగా ప్రత్యేక విమానాలు నడుపుతోంది. వచ్చే మూడు రోజులలో మొత్తం 26 విమానాలను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## భక్తిశ్రద్ధలతో కొమురవెల్లి మల్లన్న పెద్దపట్నం

సిద్దిపేట,మార్చి2:
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా మల్లన్న ఆలయంలో పెద్దపట్నం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దీంతో ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఒగ్గు పూజారులు స్వామివారి కల్యాణోత్సవాన్ని స్తుతిస్తూ పెద్దపట్నం కార్యక్రమం రాత్రి 12 గంటలకు ప్రారంభించి.. వేకువఝాము వరకు కొనసాగించారు. ఆలయ అర్చకులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి పట్నం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు పట్నం దాటిన అనంతరం భక్తులు మల్లన్నను దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి వారిని మంత్రి నిరంజన్ రెడ్డి దపంతులు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అబ్రహం స్వామివారి అభిషేకంలో పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన
# ముత్తారం త్రికుటరేశ్వర ఆలయం
### వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు

భీమదేవరపల్లి మార్చ్ 02 (ప్రజామంటలు): ముత్తారం త్రికూటేశ్వర ఆలయంలో బుధవారం శ్రీ శ్రీ శ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్



ఆదేశానుసారం కొటేశ్వరాచారి బృందం మహా మృత్యుంజయ హెూమం నిర్వహించారు. మహా శివరాత్రి మహెూత్సవాలలో భాగంగా చివరిరోజు కార్యక్రమానికి సిద్దేశ్వర మహారాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా%. మహాశివరాత్రి విశిష్టతను తెలుపుతూ, బ్రహ్మసూత్రము ఉన్న శివలింగానికి పూజలు చేస్తే కోటిజన్మల పుణ్యఫలం అన్నారు. కలియుగంలో కలతలతో నిండి పోయిందని కలతలు పోవాలంటే దైవచింతన అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం భక్తులకు కు విభూతి రుద్రాక్షలు ఇచ్చి నుదుట తిలకం దిద్ది భక్తులను ఆశీర్వదించారు.

**మహా సరస్వతీ ఆలయ నామకరణం:**
ముత్తారం త్రికుటేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన సరస్వతి ఆలయానికి పేరు పెట్టారు. ఆలయ విశిష్టతను తెలుపుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి అష్టభుజాలు కలిగివున్న మహా సరస్వతి మాత విగ్రహాన్ని నెలకొల్పబోతున్నట్లు శ్రీ శ్రీ శ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, మామిడాల సతీష్, ఏనుగు రామ్ రెడ్డి, విజయ్ ప్రసాద్ రెడ్డి, మొకిడి వరుణ్, ప్రకాష్, ప్రదీప్, ఊరడి సాయిక్రిష్ణారెడ్డి, బొక్కల శ్రీకాంత్ రెడ్డి, దేవరాజ్ సురేష్, నరేష్, హరీష్, పాల శంకర్, మామిడాల శ్రావణ్, అరవింద్, పోగుల అరుణ్, అజిత్, వడ్డేపల్లి మనోజ్, సురేష్, సురేందర్, మహేందర్ రెడ్డి, తిరుపతి, శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఆకాష్, కరుణాకర్ రెడ్డి, రాంరెడ్డి, మోగిలి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని జడ్పీ చైర్మన్, జడ్పీ ఛైర్మన్ డా.సుధీర్ కుమార్, జడ్పీటీసీ వంగ రవి, మార్పాటి మహేందర్ రెడ్డి, శనిగరం సదానందం, రేణికుంట్ల శాంతి కుమార్, మాడుగుల అశోక్, గుడికందుల రాజు, పూర్ణచందర్ (పున్ని) సందర్శించారు.

# కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణం
## కన్నులారా తిలకించిన భక్తజనం

సుప్రసిద్ధ ప్రాచీన పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలోని శ్రీరామలింగే శ్వరాలయంలో, మహా శివరాత్రి ఉత్సవ వేడుకల్లో శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం అశేష భక్త జన సమక్షంలో కన్నుల పండువగా జరిగింది. రామలిం గేశ్వరాల యంలో మంగళ వారం అర్ధరాత్రి లింగోద్భవ వేళ విదివిధాన వేదోక్త సాంప్రదాయరీతిలో ప్రత్యేక నిశి పూజలు, లింగోద్భవ అర్చనలు నిర్వహించారు. బుధవారం ఉద యాత్పూర్వం 2.00 గంటలకు సనాతన క్షేత్ర సాంప్రదాయాన్ని అనుసరించి, రామలింగేశ్వరుని ఉత్సవ మూర్తులను పట్టణంలో మంగళ వాద్యాలతో ఊరేగించి, దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ మార్గ



దర్శకత్వంలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, సంతోష్ శర్మ, సంపత్కుమార్ శర్మ, రాజగోపాల శర్మ, అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ, ప్రవీణ్ శర్మ, సిబ్బంది ఆధ్వర్యంలో, క్షేత్రంలోని భక్తుల ఇళ్ళనుండి ప్రాచీన ఆచారం ప్రకారం తలంబ్రాలను కొనితె చ్చారు. సర్వాలంకార శోభితులైన ఉత్సవ మూర్తులను రామేశ్వరాల యంలోని కళ్యాణ వేదికపైకి, ప్రధానాలయం నుండి వేదమంత్రా లతో మంగళ వాద్యాలతో



వేంచేపు చేసి కైలాస గిరీశునికి, జగన్మోహి నియైన గిరికకు వేదపండితుల ఆచార్యత్వంలో, లోక కళ్యాణార్ధం వివాహం జరిపించగా, ఉపవాస దీక్షాపరులైన వేలాదిమంది భక్తులు కన్నులారా గాంచి తరించారు. శివపార్వతుల కళ్యాణం, శివలీ లల గురించి పండితులు వివరిం చారు. ఉదయా త్పూర్వం నాలుగు గంటలకు, స్థానికులు వొజ్జల సీతారామ శర్మ, సూర్యకళ దంపతులు బహూకరించిన, సర్వాంగ సుందరంగా అలంకృత మైన రామలింగేశ్వర రథంపై స్వామి ఉత్సవ మూర్తులను ఆసీనుల గావించి ఆలయం చుట్టూ అయిదు ప్రదక్షిణలు జయ జయ ధ్వనాల మధ్య గావించారు. ధర్మపురి బ్రాహ్మణ సేవా సమితి, స్వచ్ఛంద కార్యకర్తలు రథోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కాగా వేలాది భక్తులు అనుసరించి ప్రదక్షిణలు జేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ శర్మ, సీ. ఆ. శ్రీనివాస్, సిబ్బంది కార్యక్రమా లను పర్యవేక్షించారు. గోదావరీ తీరస్థ మార్కండేయ మందిరంలో స్థానిక పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో బిల్వార్చనాది కార్యక్రమాలు నిర్వహించగా వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. ప్రధానంగా క్షేత్ర సమీపస్థ శ్రీ అక్కపల్లి రాజేశ్వరాలయంలో శివ రాత్రి సందర్భంగా దేవస్థానం చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, ధర్మకర్తల, నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, నిశి పూజలు, లింగోద్భవ అర్చనలు, రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి, నాగారం, కమలాపూర్, జైనా, రాజారంలలో భక్తుల భాగస్వామ్యంతో అశేష భక్తజన సమక్షంలో ఘనంగా కార్యక్రమాలను నిర్వహించారు. వైశ్య, వర్తక సంఘాధ్యక్షులు మురికి శ్రీనివాస్, జక్కు రవీందర్, అక్కినపెల్లి రాజేందర్, సతీష్, శంకరయ్య నేతృత్వంలో భక్తుల సౌకర్యార్థం ఉచితంగా వాహనాల ను సమకూర్చి ప్రశంసా పాత్రులైనారు. పురపాలక సంఘం కమిషనర్ రమేష్ , చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, మేనేజర్ బాల గంగాధర్, కౌన్సిలర్లు, సిబ్బంది భక్తుల సౌకర్యా ల కల్పనకు సహకరించారు. చుక్క చిన్న నర్సయ్య, లక్ష్మి కుమారులైన రాజేశ్, శంకర్, సత్యనారాయణ, భీంరాజు కుటుంబ సభ్యుల సహ కారంతో బుధవారం అన్నదానం గావించారు. నేరేళ్ళ గ్రామంలో నూతన నిర్మిత శివాలయంలో, నేరేళ్ల సమీపస్థ సాంబశివుని మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కేంద్ర ప్రభుత్వ గణాంకాల శాఖ వృద్ధి రేటు చూడండి

మొదటిపేజీ తరువాయి..

జీవితంలో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులుగా ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు.
ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు విజన్, ప్లానింగ్, పరిపాలనా దక్షత, డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రం బంగారు తెలంగాణ వైపు బాటలు వేస్తోందని వినోద్ కుమార్ తెలిపారు. కొత్త, చిన్న రాష్ట్రం అయినా తెలంగాణ దేశంలోనే చారిత్రాత్మక ప్రగతిని సాధిస్తోందని, ఇదే అంశాన్ని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ నివేదిక స్పష్టం చేసిందని వినోద్ కుమార్ వివరించారు.
జీ.ఎస్.డీ.పీ. విషయంలో కానీ, తలసరి ఆదాయంలో కానీ తెలంగాణ రాష్ట్రం వృద్ధి రేటు దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. జీ.ఎస్.డీ.పీ. లో రాష్ట్రం 11.2% శాతంతో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. దేశ తలసరి ఆదాయం 1,49,848 ఉండగా, తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయం 2,78,833 ఉందని, ఇది దేశ యావరేజ్ కన్నా అధికం అని ఆయన తెలిపారు. ఆ నివేదిక ప్రకారం రాష్ట్రంలో నిరుద్యోగుల రేటు 0.7% శాతం మాత్రమే ఉందని అన్నారు.

# గోదావరిలో మాఘ ముగింపు స్నానాలు

ధర్మపురి మార్చ్ 02 (ప్రజామంటలు): ధర్మపురి క్షేత్రంలో మాఘ మాసం ముగింపు సందర్భంగా బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి స్నానా లకై తరలి వచ్చారు. మహా మహి మాన్వితమైన మాఘ మాస చివరి రోజైన కృష్ణపక్ష అమావాస్య యుక్త బుధవారం ధర్మపురి క్షేత్రం భక్తుల రద్దీతో కిటకిట లాడింది. మాఘ మాసంలో అరుణోదయ స్నానం, ప్రధానంగా నదీజలాలలో



స్నానం చేయాలనే సనాతన సాంప్రదాయ ఆచరణ క్రమంలో, నెల రోజులుగా నదీస్నానం చేయడం ఆచరిస్తున్న భక్తులు, శివరాత్రి తర్వాత వచ్చిన అమావాస్య దినమైన బుధవారం నదీస్నానం, దైవ దర్శనార్థం రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు క్షేత్రానికి విచ్చేసారు. వేలాది మంది భక్తులు, యాత్రికులు, స్థానికులు ఉదయాత్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. దైవ దర్శనాభి లాషులై, దేవస్థానంలోని ప్రధానాలయాల ముందు బారులుతీరి నిలుచున్నారు. మాఘ మాస ముగింపు సందర్భంగా ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో పవిత్ర జలా లను తెచ్చి, స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగ, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, వేణుగోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాంజనేయ, శ్రీరామలింగేశ్వరాలయాలలో ప్రత్యేక అర్చనలు, పూజలు, అభి షేక, నిత్య కళ్యాణాది కార్యక్ర మాలను నిర్వహించగా, అశేష భక్తజనం ప్రత్యేక పూజాదికాలు చేయించి, మొక్కులు తీర్చు కున్నారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో మంగళ స్నానాలా చరించిన భక్తులు సంకల్పాదులను, పితృకర్మలను ఆచరించి, దాన ధర్మాలు చేసుకున్నారు. సుదూర ప్రాంతాలనుండి భక్తులు ఆర్టీసీ మరియు ప్రయివేటు వాహనాలలో తరలి వచ్చారు.

# విశ్వనగరంగా హైదరాబాద్ అభివృద్ధి
## చెత్తరహితంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు
## 40 అత్యాధునికి వాహనాలకు కేటీఆర్ పచ్చజెండా

హైదరాబాద్,మార్చి2: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు



తీసుకుంటున్నామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నగరంలోని పీపుల్స్ ప్లాజా వద్ద చెత్త తరలించే 40 అత్యాధునిక వాహనాలను మంత్రి కేటీఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఏ నగరంలో అయినా రెండు ముఖ్యమైన వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. సాలిడ్, లిక్విడ్ వేస్ట్ ఉంటాయి. స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు పరిష్కారాలు వెతుకుతూ వస్తున్నాం. 2014లో 2500 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తే.. ప్రస్తుతం 6 వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నాం. 4500 స్వచ్ఛ ఆటో టిప్పర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆటోలను చెత్త సేకరణకు ఉపయోగిస్తున్నాం. త్వరలోనే మరో 400 ఆటోలు నెల రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి. 150 డివిజన్లలో డోర్ టు డోర్ కలెక్షన్‌కు వినియోగిస్తామని అన్నారు. విశ్వనగరంగా హైదరాబాద్ ఎదగాలంటే ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి దుర్గంధం వెదజల్లకుండా చర్యలు తీసుకోవాలి. 95 సెకండరీ కలెక్షన్ ట్రాన్స్‌ఫర్ పాయింట్లు ఏర్పాటు చేసుకున్నాం. మొబైల్ కలెక్షన్ ట్రాన్స్‌ఫర్ పాయింట్లు కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. అత్యాధునికమైన సాలిడ్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ఉండాలన్న ఉద్దేశంతో అత్యాధునిక పద్ధతులను అవలంబిస్తున్నాం. లిక్విడ్ వేస్ట్ ట్రీట్‌మెంట్ కోసం సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాం. చెరువుల్లో చెత్త, గుర్రపు డెక్కను తరలించేందుకు వాహనాలను వినియోగిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలన్న కేసీఆర్ ఆశయానికి అనుగుణంగా పని చేయాలి అని కేటీఆర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో చెత్త తరలింపునకు అత్యాధునిక భారీ వాహనాలను వినియోగించనున్నట్టు జీహెచ్ఎంసీ వెల్లడించింది. 40 కొత్త ట్రక్కులను మంత్రి కేటీఆర్, తలసాని, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. జీహెచ్ఎంసీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల నుంచి జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు చెత్త తరలించేందుకు భారీ ట్రక్కులను ఏర్పాటు చేశారు. రాంకీ సంస్థ ఈ ట్రక్కులను ఏర్పాటు చేసింది. ఈ వెహికల్స్ అందుబాటులోకి వస్తే రోజూ 6,500 టన్నుల చెత్తను నగరం నుంచి జవహర్ నగర్ డంప్‌నకు తరలించనున్నారు.

# విదేశీ వ్యవహారాల్లో ఐకత్య అవసరం
## ఉక్రెయిన్ నుంచి విద్యార్థుల తరలింపులో నిర్లక్ష్యం
## కేంద్రం తీరుపై మమతా బెనర్జీ విసుర్లు
## అఖిలేశ్‌కు మద్దతుగా వారణాసికి మమతా

కోల్‌కతా,మార్చి3: విదేశీ వ్యవహారాల విషయంలో మనమంతా ఐక్యత చాటాలని, ప్రపంచం ముందు మనమంతా ఒక్కటేనని బెంగాల్ సీఎం మమత బెనర్జీ అన్నారు. విదేశీ వ్యవహారల విషయంలో తాను భారత ప్రభుత్వాన్ని విమర్శించాలనుకోవడం లేదన్నారు. ఎందుకంటే మనమంతా ఒక్కటే అన్నారు. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులపై స్పందించారు. కానీ కొన్నిసార్లు బాహ్య వ్యవహారాలు ముఖ్యమైనవి అన్నారామె. ఇతర దేశాలతో రాజకీయ,వ్యాపారాల కారణంగా మనకు కొంత సమన్వయ లోపం ఏర్పడి మనం వెనకబడి ఉన్నామన్నారు. మన విద్యార్థులు ఉక్రెయిన్‌లో ఇరుక్కుపోయారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌లో కొందరు చనిపోయారన్నారు. మరికొందరిని ఇతర దేశాలకు తరలిస్తున్నారన్నారు. కొందరు బంకర్లలో వేచి ఉంటే.. మరికొందరు రోమేనియాలో వేచి ఉన్నారు. కొందరికి ఆహారం కూడా సరిగా అందడం లేదన్నారు. ఎవరైతే ఆహారం కోసం బయటకు వస్తున్నారు వాళ్లు చనిపోతున్నారన్నారు. ప్రభుత్వానికి జరుగుతున్న పరిణామాలు గురించి తెలిసినా కూడా విద్యార్థులను ముందుగా ఎందుకు తీసుకురాలేదని మమత ప్రశ్నించారు. మరోవైపు బెంగాల్‌లో జరిగిన మున్సిపల్ ఎన్నికలపై కూడా మమత మాట్లాడారు. డార్జిలింగ్‌లో ప్రజాస్వామ్యం పునరుజ్జీవం పొందినందుకు సంతోషంగా ఉందన్నారామ. ఎన్నికల్లో పోటీ చేసిన ఐదు పార్టీలతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. త్వరలో ఉ౹ం (గూర్ఖాలాండ్ టెరిటోరియల్ అడ్మినిస్ట్రేషన్) ఎన్నికలను కలిగి ఉంటామని తెలిపారు. ఈ ఘనవిజయం ప్రజల కోసం మరింత పని చేసేందుకు మమ్మల్ని ప్రోత్సహిస్తోందన్నారు సీఎం. పశ్చిమ బెంగాల్ మున్సిపల్ ఎన్నికలలో అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. మొత్తం 108 మునిసిపాలిటీలలో 102 కైవసం చేసుకుంది. టీఎంసీ గెలిచిన 102 ప్రజా సంఘాలలో 31 మున్సిపాలిటీల్లో ప్రతిపక్షం లేదు. మమతా బెనర్జీ పార్టీ గెలిచిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ఇదిలావుంటే కోల్‌కతా విమానాశ్రయంలో సీఎం మమతా బెనర్జీ మాట్లాడుతూ అఖిలేష్ కోసం ప్రచారం చేయడానికి తాను వారణాసికి వెళ్తున్నానన్నారు. ప్రజల ఆశీర్వాదం తీసుకుని యూపీకి వెళ్తున్నానని మమత ఈ సందర్భంగా చెప్పారు. గంగా నదిపై ప్రధాన ఘాట్ గా పిలిచే.. దశాశ్వమేధ ఘాట్ ను మమత సందర్శించనున్నారు. రెండు రోజుల పాటు యూపీలో పర్యటించనున్న సీఎం మమతా బెనర్జీ.. కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించి పూజలు చేస్తారని సమాచారం.

# సీఎం కేసీఆర్ హామీమేరకు జిల్లాకు రూ. 390 కోట్ల నిధులు విడుదల
## అత్యవసర పనులకు వాడుకోవాలని మంత్రి హరీష్‌రావు సూచన

సంగారెడ్డి,మార్చి2: కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. మన ఊరు–మన బడి ఒక అద్భుతమైన పథకం, దీనిని వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని పాఠశాలలో ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరిస్తే పేద పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో చదివే అవకాశం కలుగుతుందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్ని



తీర్చిదిద్దటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రూ. 7,289 కోట్లు మన ఊరు మన బడికోసం మంజూరయ్యాయి, ఈ నిధులు సక్రమంగా వినియోగిస్తే విద్యా వ్యవస్థలో మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సంగారెడ్డి పర్యటనకు వచ్చినప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం రూ. 390 కోట్ల నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులను ప్రజల అత్యంత అవసరమైన పనులకు ఉపయోగించే విధంగా ప్రతిపాదనలు రూపొందించే విధంగా ఎమ్మెల్యేలు చొరవ చూపాలన్నారు. ధళిత బంధు, మన ఊరు మన బడితో పాటు పలు సంక్షేమ పథకాల అమలుపై మంత్రి హరీష్‌రావు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, మహిపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు షారుఖ్ హుసేన్, శేరి సుభాష్‌రెడ్డి, రఘోత్తంరెడ్డి, యాదవరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ నెల 8వ తేదీన సీఎం కేసీఆర్ వనపర్తి జిల్లాలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని హరీశ్‌రావు తెలిపారు. 9వ తేదీ నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈ పనులను ప్రారంభించాలని ఆదేశించారు. స్కూళ్ల మరమ్మతులు, నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లు చూసుకోవాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం కల్లా మన ఊరు మన బడికి పాఠశాలలను సిద్ధం చేయాలి. మన ఊరు మన బడి కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో మన ఊరు –మన బడి కార్యక్రమం కింద 1,097 పాఠశాలల్ని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు, ఎమ్మెల్యేలు తమ ఒక నెల వేతనాన్ని డొనేట్ చేస్తున్నారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. దళితబందు కింద ఈ ఏడాది ఉమ్మడి మెదక్ జిల్లాలో 1156 మంది లబ్దిదారులకు రూ. 115 కోట్లు వినియోగించనున్నామని తెలిపారు. దళితబంధు కార్యక్రమం లో ఎక్కవగా డెయిరీ యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించండి. ఏ యూనిట్ ఇచ్చినా సక్రమంగా వినియోగించుకునే విధంగా ఎమ్మెల్యేలు, అధికారులు స్వయంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు.

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి
# తెరాస ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..



ధర్మపురి క్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మన ఊరు – మన బడి అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ రవి తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమం విజయ వంతగా అమలవడం కోసం ఎంపి కైన పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ప్రజా ప్రతినిధుల సలహాలు సూచనలు అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్, నీటి పారుదల శాఖపై అధిక శ్రద్ధ వహించి విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందన్నారు.అలాగే ప్రభుత్వం విద్య, వైద్య, రంగాల పై అధిక శ్రద్ధ వహిస్తుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపా యాలు కల్పించేందుకై సీఎం కేసీఆర్ రూ.7600 కోట్లు మంజూరు చేసి మన ఊరు– మన బడి కార్యక్రమం రూపొందించారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రవి మాట్లాడుతూ కార్యక్రమం క్రింద 12 అంశాల్లో పనులు చేపట్టడం జరుగుతుం దన్నారు. జిల్లాలో మొదటి దశలో 274, ధర్మపురి నియోజకవర్గంలో 73పాఠశాలలను గుర్తించి నట్లు కలెక్టర్ తెలిపారు. డీ ఈ ఓ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు జెడ్పీటీసీలు అరుణ రాజేందర్ జలంధర్, ఎం ఈ ఓ భూమయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, హెచ్ ఎం లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.




కరీంనగర్ పట్టణం అలుగునూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం స్థాపన కై మానకోండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో చర్చించిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ అధికారులు

### నిరుపేద కుటుంబానికి అండగా

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్

**మెట్ పల్లి మార్చి 02 (ప్రజామంటలు):** మెట్‌పల్లి పట్టణంలోని అర్బన్ కాలని (ఇందిరమ్మ ఇండ్లు) కి చెందిన ఒక బీద మహిళ అనారోగ్యంతో మృతి చెందగా దహన సంస్కారాలు చెయ్యడానికి ఆర్థికంగా స్థోమత లేక దినస్థితిలో ఉన్న కుటుంబం గురించి



ఆ ఏరియా వాళ్ళు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారికి సమాచారం తెలపగా ట్రస్ట్ వారు ఆ మహిళ దహన సంస్కారానికి కావలసిన కట్టెలు మరియు ఖర్మకాండకి కావలసిన బియ్యం మరియు ఇతర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రి మహదేవ్, తిరిసుల్ల అర్జున్, ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్, సభ్యులు మనిదీప్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

**కథలాపూర్ మార్చి 02 (ప్రజామంటలు):** మండలంలోని పోతారం లోంక రామేశ్వర స్వామి ఆలయం, అంబారిపేట శివాలయం, చింతకుంట తారకేశ్వరా స్వామి ఆలయాలు శివనామస్మరణలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే జాతర వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లి తిరుగూ ప్రయాణంలో ఈ దైవ



క్షేత్రాలను దర్శించుకుంటారు. జాతర వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఇబ్బంది పడకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి, శివలింగాలకు అభిషేకం చేస్తున్నారు.ఆలయాల్లో స్వామి వారి దివ్యలింగానికి అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నపూజ నిర్వహించి అన్నదానం చేశారు. పలువురు ప్రజా ప్రతినిధులు జాతర వేడుకల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాల దరఖాస్తుల తేదీ 14వ తేదీ వరకు పొడగింపు

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** దివ్యాంగులకు అందజేసే ఉపకరణాల దరఖాస్తు స్వీకరణ గడువు తేదీ ఈనెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ జనగాం తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు సంబంధించిన అన్ని రకాల పథకాలు ఆన్లైన్ చేసినందున సహాయ ఉపకరణాలు బ్యాటరీ వీల్ చైర్ లు 6 ల్యాప్టాప్ 4 డైసీ ప్లేయర్స్ 2 ఫోర్ జి స్మార్ట్ఫోన్లు 7 జనగామ జిల్లా కు కేటాయించిన మంజూరీ నిమిత్తం అర్హులైన దివ్యాంగులు www.tsobmms.cgg.gov.in వెబ్‌సైట్ నందు సంబంధించిన గ్రూపు పత్రాలతో ఈనెల 14వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఇతర వివరాలకు మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల సంక్షేమం వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి సెల్ ఫోన్ నెంబర్ 9573139411 ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

## ఎమ్మెల్యేకి మంగళ హారతులతో స్వాగతం పలికిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు

**మెట్ పల్లి మార్చి 02 (ప్రజామంటలు):** ఇంటింటికి వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన దేశవేణి లక్ష్మి సాయన్న యాదవ్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో



భాగంగా ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరీక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూర్ సర్పంచ్ చౌట్పల్లి లావణ్య అంజయ్య యాదవ్, ఉప సర్పంచ్ నేరెళ్ల శ్రీధర్, ఎంపీటీసీ తుమ్మల పుష్ప రాజారెడ్డి, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు లక్కం మహిపాల్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు మాకునూరి రాజేష్, పిఎసిసి చైర్మన్ నవీన్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కసడి తిరుపతి యాదవ్, బండ శ్రీనివాస్ యాదవ్, చెనవేణి బాలరాజు యాదవ్, బండ రాజు యాదవ్, ఎండి జావీద్, లక్కం రాజు యాదవ్, చిట్యాల రాజారామ్, పలువురు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని డిమాండ్

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** ఆర్.బి.ఐ. స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అసెంబ్లీ లో తీర్మానం చేయాలనీ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ డిమాండ్ చేశారు. బుధవారం చోటుప్పల్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అంబేద్కర్ ఫోటో బహుకరించి సి యం కె సి ఆర్ దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. మచ్చగిరి, జి. ప్రశాంత్, కె. కర్ణాకర్, టి. సైదులు పాల్గొన్నారు.



## సాంబశివుని సన్నిధిలో "నక్క రాజు" స్వరాభిషేకం

### దర్శించుకున్న మంత్రి కొప్పుల, డిసిసి అధ్యక్షులు అడ్లూరి

**బుగ్గారం/జగిత్యాల మార్చ్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని సంతాన యుక్త శ్రీ సాంబశివ నాగేశ్వరాలయంలో నక్క రాజు అనే






కళాకారుడు నిర్వహించిన 24 గంటల నిర్విరామ మహా సంకల్ప గాన స్వరాభిషేకం ఎంతగానో అలరించింది. ఆలయ కమిటీ చైర్మన్ మసర్ధి రాజిరెడ్డి పర్యవేక్షణలో, శివదీక్ష స్వాములచే శివ నామస్మరణ తో ప్రారంభ మయింది.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఇట్టి కార్యక్రమాన్ని భక్తులు స్వయంగా తిలకించి, నయణాలతో వీక్షించి తన్మయత్వం చెందారు. ఆలయాన్ని దర్శించుకున్న ప్రముఖులు, భక్తులు ఈ స్వరాభిషేకాన్ని కూడా వీక్షించి కళాకారుడు నక్క రాజును ఎంతగానో అభినందించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జడ్పీటిసి బాదినేని రాజేందర్, బుగ్గారం సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు మహేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, వివిధ పార్టీల నాయకులు పలువురు ప్రజాప్రతి నిధులు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, బోయినిపెల్లి శ్రీధర్ రావు, గడ్డం రమేష్, మల్లిక్ తేజ, కళాకారుల బృందం, భక్తులు తదితరులు హాజరయ్యారు. నక్కరాజు ను ప్రత్యేకంగా అభినందించారు. శాలువాలతో సత్కరించారు.

## రైతు మహా పాదయాత్రను విజయవంతం చేయండి

### జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి

**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ నుండి ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుండి నిజామాబాద్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు పన్నాల తిరుపతిరెడ్డి , చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డిలు విజ్ఞప్తి చేశారు . జగిత్యాలలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం నాడు జగిత్యాలకు చెందిన జర్నలిస్ట్ చిట్ల సుధీర్ , మేడిపల్లికి చెందిన జర్నలిస్ట్ బండ్ల సురేష్ ల మృతికి రైతు ఐక్యవేదిక నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు . అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ... మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని, ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పసుపు పంటకు 15 వేల రూపాయల మద్దతు ధరను ప్రకటించి కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) జాబితాలో చేర్చాలని, ఎర్ర జొన్నలకు క్వింటాలుకు 4500 రూపాయల మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీని అమలు చేయాలని , యాసంగిలో మొక్కజొన్న, వరి ధాన్యం, పప్పు దినుసులను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 3వ తేదీ గురువారం నుండి ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుండి ప్రారంభించి నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు పాదయాత్రను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. రైతు మహా పాదయాత్ర కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలకు




చెందిన రైతులతో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తమ తమ రాజకీయ పార్టీ జెండాలను పక్కనబెట్టి స్వచ్ఛందంగా రైతుల పక్షాన రాజకీయాలకతీతంగా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జరిగే రైతు మహాపాదయాత్ర కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు . ఈ సమావేశంలో సిడిసి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు గురిజెల రాజారెడ్డి, శేర్ నర్సారెడ్డి, కాటిపల్లి నాగేశ్వర్ రెడ్డి, బందెల మల్లయ్య, వేముల కరుణాకర్ రెడ్డి, క్యాతం సాయి రెడ్డి, వామన్ రెడ్డి, కోల నారాయణ, విక్రమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### ఓం నమశ్శివాయతో మార్మోగిన దేవాలయాలు

**చిగురుమామిడి మార్చి 02 (ప్రజామంటలు):** మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా మంగళవారం రోజున శివపార్వతుల కళ్యాణం ఇందుర్తి హరిహర క్షేత్రంలో కన్నుల పండుగా నిర్వహించారు ఇందుర్తి శివాలయంలో మంగళవారం తెల్లవారుజామున 4:30 నిమిషాల నుండి మహాన్యాస రుద్రాభిషేకాలు, కుంకుమ పూజలు, అర్చనలు, అభిషేకాలు, తదితర కార్యక్రమాలు వేద మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు వేదపండితులు రాజన్నశర్మ, కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హరి హర క్షేత్రం మొదటిసారి వృక్ష ప్రదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి రావడంతో డబ్బు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. శివునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రజా ప్రతినిధులు సురేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. మండలంలోని 17 గ్రామాల్లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామునసే నిద్రలేచి ఇళ్లను నీటితో శుభ్రం చేసుకుని, తలస్నానాలు ఆచరించి పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు అనే తేడాలు లేకుండా నూతన వస్త్రాలు ధరించి దైవదర్శనం చేసు కున్నారు. సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలు చల్లగా ఉండాలని కోరుతూ వేడుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా చలువ పందిర్లు వేశారు. నీరు, తదితర సౌకర్యాలను ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొందరు భక్తులు నిష్టతో ఒక్క పొద్దులు,



జాగరణలో ఉండగా భక్తుల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు అందె స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొడకండ్ల కృష్ణమూర్తి మాజీ సర్పంచులు పుల్లూరు రాజు పులి వీరవ్వ లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాంతాలా శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శులు చింతపూల విజయ్ కుమార్, గాదె రఘునాథ్ రెడ్డి, వినిశెట్టి కిషన్, పుల్లూరు శ్రీనివాస్, గట్టు ఏల్లయ్య, కూన సంతోష్, సోన్నాయిల భరత్, సంధ వేణి నగేష్, విష్ణు, కుట్ల శ్రీను, శేఖర్, సుధగోని శ్రీనివాస్, సంధ వేణి శ్రీశైలం, దుస్స ఆదిత్య, పవన్, సాయి, అజయ్, ప్రశాంత్, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సమస్యలు పరిష్కరించాలి

**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** బీసీల సమస్యలు పరిష్కారించాలని టీ బీసీ జే ఏ సి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదోన్నతుల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిం చాలని, ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ భద్దత కల్పిం చాలని, క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తమ సంఘం తరపున కోరారు.



ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, అధ్యక్షుడు కొండా లక్ష్మన్,కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్,జిల్లా యువజన జేఏసీ అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి పంబాల రామ్ కుమార్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, కార్యదర్శి పుప్పాల విజయ, సంఘం జిల్లా, డివిజన్ ,మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిద్ధరామేశ్వర స్వామి సన్నిధిలో లింగోద్భవం

**కామారెడ్డి మార్చి 02 (ప్రజామంటలు):** శివరాత్రి పర్వదినం సందర్భంగా బిక్కనూరు లోని శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభూ లింగం సన్నిధిలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు ప్రత్యేక అర్చ నలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు లింగోద్భవ కార్యక్రమం ప్రత్యేక అలంకరణ జరిగాయి. ఈ కార్యక్రమాలకు వివిధ జిల్లాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్, చైర్మన్ మహేందర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు మొరం శెట్టి రాములు కుటుంబ సభ్యులు, మొరం శెట్టి సిద్దయ్య, కామారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు గజ్జెల బిక్షపతి, అతి మామూలు శ్రీధర్ పూజారులు సిద్ధగిరి శర్మ, రామగిరి శర్మ, రాజు పంతులు, నవీన్, జిఆర్ఎల్ రోడ్ లైన్స్ సంతోష్, పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. బుధవారం ఉదయం ఒంటిగంటకు నిర్వహించిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





కరీంనగర్ పట్టణం మానేరు వంతెన వద్ద నిర్మిస్తున్న వాటర్ పైలాన్ పనులను పరిశీలించిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో, కార్పొరేటర్లు జంగిల్ ఐలేంధర్ యాదవ్ బోనాల శ్రీకాంత్, టిఆర్ఎస్ నాయకులు ఎడ్ల అశోక్, గంధ మహేష్ మరియు మున్సిపల్ అధికారులు

## వెల్లుల్ల గ్రామంలో 'మన ఊరు-మన బడి'

**మెట్ పల్లి మార్చి 02 (ప్రజామంటలు):** మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తాం అన్నారు. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో భాగంగా బుధవారం వెల్లుల్ల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులని పరిశీలించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాఠశాలలో చేయాల్సిన అభివృద్ధి పనులపై ఇంకా



జరగవలసిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి, ఉప సర్పంచ్ లింగ రెడ్డి, ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఎంపీటీసీ పాక లత నరసయ్య, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఎంపీపీ మహాశివరాత్రి పూజలు

**రాయికల్ మార్చి 02 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గల శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎంపీపీ



లావుడ్యా సంధ్యారాణి సురేంధర్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ధర్మ కర్తలు, ఎంపీపీ దంపతులను సన్మానించారు. వెంట గ్రామ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొరిపెల్లి సామిరెడ్డి, మర్రిపెల్లి నారాయణ గౌడ్, కుంట గంగారెడ్డి, యువ నాయకులు కొక్కెర చంద్రశేఖర్, సోమయ్య, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ తదితరులు ఉన్నారు.

## దైవ దర్శనానికి వెళుతూ బస్సు ఢీకొని మృత్యువాత

**కథలాపూర్ మార్చి 02 (ప్రజామంటలు):** దైవ దర్శనానికి వెళుతూ మృత్యువాత పడిన ఘటన మండలంలోని తాండ్రియాల ఎక్స్ రోడ్లో చోటుచేసుకుంది. తాండ్రియాల గ్రామానికి చెందిన తెడ్డు వసంత (50) బుధవారం బైక్ పై కుటుంబసభ్యులతో కలిసి సమీప పోతారం గ్రామం లోంక రామేశ్వర స్వామి జాతర దర్శనానికి వెళుతూ ఉండగా మెట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసి బస్సు వెనుక నుండి ఢీ కొనడంతో వసంతకు తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. కుటుంబ పెద్ద దిక్కు ను కోల్పోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబసభ్యులు, వైస్ ఎంపిపి కిరణ్ రావు రోడ్డు పై బైఠాయించారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది. బాధితకుటుంబానికి న్యాయం చేయాలని సర్పంచ్ గంగ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు కారణమైన ఆర్టీసీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మొగిలిపేటలో శివపార్వతుల కళ్యాణం

**మల్లాపూర్ మార్చి 02 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో శ్రీ కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద శివపార్వతుల కళ్యాణం



అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం సూర్యోదయానికి ముందే శివలింగానికి అభిషేకం నిర్వహించి గ్రామంలోని పురవీధుల గుండా శివపార్వతులను ఊరేగింపుగా తీసుకువచ్చి శ్రీ కోటిలింగేశ్వర ఆలయం వద్ద కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వనతడుపుల నాగరాజు స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎలాల రవీందర్ రెడ్డి. వివిధ కుల సంఘాల అధ్యక్షులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహసభ రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో బుధవారం మల్లికార్జునస్వామి ఆలయంలో యాదవ సంఘం అధ్వర్యంలో పూజలు చేసి అనంతరం అఖిల భారత యాదవ మహసభ రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరించారు.



మాస్టర్ జీ విద్యా సంస్థల అధిపతి సింగిరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, అఖిల భారత యాదవ మహసభ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజ్ యాదవ్, వరంగల్ 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జనగామ యాదవ సంఘం నాయకులు కనుగంటి ముత్తయ్య యాదవ్, కుకట్ల మల్లయ్య యాదవ్, కాశీ,మల్లేష్, చంద్రయ్య, శేఖర్ యాదవ్, పాండు యాదవ్, శివరాజ్ యాదవ్, బిక్షపతి, శ్రీశైలం, బాలకృష్ణ, శ్రీనివాస్,యతిరాజు, మల్లయ్య, దర్మెందర్ యాదవ్, రాజు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ విధానంతో నిత్యావసర వస్తువుల పంపిణీ

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** బయోమెట్రిక్ విధానం ద్వారా నే నిత్యవసర వస్తువుల పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2022, మార్చి నెల నుండి చౌక ధర దుకాణాల ద్వారా చేపడుతున్న నిత్యవసర వస్తువుల పంపిణీ బయోమెట్రిక్ విధానం ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కరూ లేదా వృద్ధులు, కుష్టు వ్యాధిగ్రస్తులు బయోమెట్రిక్ లేకున్నా ఐరిస్ లేదా ఓటీపీ ద్వారా నిత్యవసర వస్తువులు పొందవచ్చునన్నారు. 2022 మార్చి 1వ తేదీ నుండి ఈ-పాస్ మిషన్ ద్వారా వేలిముద్రలు, ఐరిస్ సదుపాయం ద్వారా బియ్యాన్ని చౌక ధరల దుకాణాల్లో రేషన్ డీలర్ల ద్వారా పొందవచ్చునన్నారు. ప్రభుత్వ నిబంధనలు అమలు చేయని రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వినియోగదారులు బయోమెట్రిక్ ద్వారా నిత్యవసర వస్తువులు సకాలంలో పొందాలని కలెక్టర్ కోరారు.



## అధికారులతో కలిసి తెరాస నేతల బస్తీల పర్యటన

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని పద్మారావునగర్ లో బుధవారం తెరాస పార్టీ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్, జీ హెచ్ ఎమ్ సీ అధికారులతో కలసి పర్యటించారు. ఈసందర్భంగా



ఈశ్వరమ్మ బస్తీ, సరస్వతీ, గరోండ, త్రివేణి ఆపార్ట్ మెంట్ ల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులను స్థానికులు నాయకుల దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన పార్టీ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ తాగునీటి సరఫరాలోలో ప్రెషర్ ఇబ్బంది, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కారిం చాలని సంబంధిత అధికారులకు సూచన చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎమ్సీ డీఈ ఆంజనేయులు, ఏఈ వెంకట్, హెచ్ ఎమ్ డబ్ల్యూఎస్ డీజీఎమ్ కృష్ణారావు, ఏఈ నవ్య, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మన్నె సుధాకర్ రెడ్డి, ముక్క శ్రీను, హరి చారి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో మాజీ మంత్రి మర్రి శశిధర్రెడ్డి పూజలు

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** మహాశివరాత్రి వేడుకలు బన్సీలాల్ పేటలో ఘనంగా జరిగాయి. శివాలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి డివిజన్ లోని నీలం



బాలయ్య దొడ్డి ప్రాంతంలోని శ్రీసిద్ధి లింగేశ్వర దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అంబాలా ఈశ్వర్ బాబు, గుంటి సత్యనారాయణ, రఘునాథ్ గౌడ్, శ్రీనివాస్, వెంకట్ రాజు, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 13న స్కై 200వ అన్నదానం

**అభినందించిన బీఎస్ రాములు : పోస్టర్ ఆవిష్కరణ**

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** జంట నగరాల్లోని ప్రధాన రహదారుల ఫుట్ పాత్ ల మీద ఏ దిక్కు, మొక్కు లేకుండా దుర్భర జీవనం సాగిస్తున్న అనాధలు, అభాగ్యులకు, నిరాశ్రయులకు ప్రతి నెలా రెండు సార్లు అన్నదాన కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహి స్తున్న స్కై ఫౌండేషన్ ఆర్గనైజర్స్ అభినందనీయులని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి ఛైర్మన్ బీఎస్ రాములు అన్నారు. మార్చి 13 న నిర్వహించబోవు 200 వ అన్నదాన కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను ఆయన బుధవారం




ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించాలి

**కరీంనగర్ మార్చి 02 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 7ఏడు సంవత్సరలు గడిచిన యూనివర్సిటీ అభివృద్ధికి నోచుకోని పరిస్థితి ఉంది అని అన్నారు. రానున్న అసెంబ్లీ బడ్జెట్లో శాతవాహన యూని వర్సిటీకి 100 కోట్ల రూపాయలు కేటాయించాలి. ప్రభుత్వం గతంలో 9 కోట్లు కేటాయించడం వలన కేవలం ప్రొఫెసర్ టీచింగ్ నాన్-టీచింగ్ వారికి జీతాల వరకే సరిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. దీనివల్ల యూనివర్సిటీ




అభివృద్ధి ఎలా చెందుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీసం యూనివర్సిటీ విద్యార్థులకు అందుబాటులో బ్యాంకు, ఎటిఎం లేని పరిస్థితి ఉన్నది అదే విధంగా రవాణా సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున యూనివర్సిటీ అభివృద్ధి కోసం అధిక బడ్జెట్ కేటాయించాలి. నూతన కోర్సులు ఇంటిగ్రేటెడ్ పీజీ ఎల్ఎల్బి బిఈడి కోర్సులు ఏర్పాటు చేయాలి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధి కోసం 100 కోట్లు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ నాయకులు శశికుమార్, సురేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత శ్రీపాద రావు 85వ జయంతి వేడుకలు

**కరీంనగర్ మార్చి 02 (ప్రజామంటలు):** దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 85వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు యం డి తాజ్, డిసిసి ఉపాధ్యక్షులు మడుపు




మోహన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ తోపాటు పలువురు శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీపాదరావు విగ్రహం వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన ఈ కార్యక్రమానికి కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ నాయకులు వైద్యుల అంజన్ కుమార్లతో పాటు పలువురు శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకరుగా పని చేసిన గొప్ప నాయకులు అని, వారి 85 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అని, అజాత శత్రువు గా ఉండి ఆంధ్రప్రదేశ్ తో పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి పరంగా ముందు వరుసలో నిలిపారని, నక్సలైట్ల చేతిలో మరణిం చిన వారి ఆశయ సాధన కోసం, తనయుడైన దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషి చేయడం అభినందనీయమని, శ్రీపాద రావు సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల రాము, లింగం పెల్లి బాబు, కుర్ర పోచయ్య, బొబ్బిలి విక్టర్, నిహాల్ అహ్మద్, మామిడి సత్యనారాయణ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, సలీమ్ ఉద్దీన్, ముక్క భాస్కర్, ఏఖ్రా, దండి రవీందర్, మేకల నరసయ్య, ఎండి చాంద్, రోళ్ల సతీష్, షాహీన్ షా, పోరండ్ల రమేష్, జి.డి. రమేష్, ఎస్డి అజ్మత్, మొసళ్ల రామ్ రెడ్డి, శివ, చింతలపెల్లి రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల కరోనా సేవలు చరిత్రలో సుస్థిరం

**డీ.ఎమ్.ఈ. డా. కె.రమేశ్రెడ్డి**

**త్వరలో గాంధీలో కోవిడ్ అమరుల స్మారక చిహ్నం**

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** కరోనా పాండమిక్ లో పేషంట్లకు వైద్యం చేస్తూ కోవిడ్ బారిన పడి ప్రాణాలు



కోల్పోయిన మెడికల్ స్టాఫ్, వారి కుటుంబసభ్యుల త్యాగం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని డీ.ఎమ్.ఈ డా. కె.రమేశ్ రెడ్డి అన్నారు. బుధవారం నాటికి కోవిడ్ వైరస్ వెలుగు చూసి సరిగ్గా రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా గాంధీ అలుమ్ని భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కోవిడ్ అమరుల ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. డీఎమ్ఈ మాట్లాడుతూ....కోవిడ్ పాండమిక్ లో వచ్చిన అనేక పుకార్లను పట్టించుకోకుండా సంయమనంతో వ్యవహరించి, ప్రజలకు సరైన సమాచారాన్ని అందచేసిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది సేవలు మరవలేమన్నారు. దేశంలో మరెక్కడ లేని విధంగా 85 వేల మంది కోవిడ్ పేషంట్లకు వైద్యం చేసి డిశ్చార్జీ చేసిన ఆసుపత్రిగా గాంధీ ఘనత వహించిందని అన్నారు. అలాగే 650కి పైగా ఐసీయూ బెడ్లల్లోని పేషంట్లకు వైద్యం చేయడం మాములు విషయం కాదన్నారు. ఈ క్రెడిటంతా గాంధీ మెడికల్ స్టాఫ్ కు దక్కుతుందన్నారు. కరోనా పాండమిక్ లో ప్రాణాలు కోల్పోయిన వారి గుర్తుగా గాంధీ మెడికల్ కాలేజీ




ఆవరణలో త్వరలోనే స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచంలోనే రికార్డుగా వేలమందికి కరోనా వైద్యం అందచేసి ప్రాణాలు కాపాడిన వైద్య సిబ్బందికి సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ లు డా. నర్సింహరావు, డా.శోభన్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, ఆర్ ఎమ్వో లు డా.జయకృష్ణ, డా. నరేందర్ కుమార్, వైద్యా ధికారులు డా. శ్రవన్ కుమార్, డా. శేషాద్రి, డా.ప్రభాకర్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, డా.సంగీత, డా. కృష్ణమూర్తి, సీఐ సంజయ్, అలుమ్ని సెక్రటరీ డా. జి. లింగమూర్తి, టీఎన్జీవో గాంధీ యూనిట్ నాయకులు యాదిలాల్, జనరల్ మేనేజర్ వెంకటరమణ, విశ్వనాథ్, శివరామిరెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ ప్రదీప్, గాంధీ వైద్యులు, నాన్ మెడికల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

### మార్చి 28, 29 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో

## రవాణా రంగ కార్మికులు పాల్గొనాలి

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్**

**కరీంనగర్, మార్చి 02 (ప్రజామంటలు):** కేంద్ర కార్మిక సంఘాలు మరియు అఖిలభారత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు మార్చి 28, 29 తేదీల్లో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో కరీంనగర్ జిల్లాలోని ఆటో, ట్రాలీ, మినీ గూడ్స్, డీసీఎం, ఆటోమొబైల్ కార్మికులు, మెకానిక్స్ లు తదితర రవాణా రంగ కార్మికులందరూ విజయవంతం చేయాలని కరీంనగర్ నుండి గంగాధర ప్రాతం టాటా ఏసీ ప్యాసింజర్ డ్రైవర్ జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ రవాణా రంగ కార్మికుల ను కోరారు. ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.... రవాణా రంగ కార్మికులు స్వయం ఉపాధి ద్వారా అప్పులు చేస్తూ ,ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు భరిస్తూ, పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను తట్టుకొని అనేక ఇబ్బందులతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. పొద్దంతా పనిచేస్తే వాహన ఈఎంఐలు కట్టలేక ,ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు భరించలేక అనేకమంది రవాణా రంగ కార్మికులు ఇతర పనులు ఎంచుకుంటున్నారు. మూలిగే నక్కపై తాటి పండు పడ్డ విధంగా కరోనా సమయంలో కూడా కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచింది. మోటార్ వాహన చట్టం ద్వారా భీమా ప్రీమియం రేట్లు ,ఆర్టీసీ చార్జీలను విపరీతంగా పెంచింది. రోడ్డుపై వెళ్లిన వాహనాలను అనేక అక్రమ కారణాలు చూపిస్తూ విపరీతమైన ట్రాఫిక్ చలన్స్ వేస్తున్నారు. పోలీసు, ఆర్టీఏ అధికారుల వేధింపులు ఎక్కువైనాయి. పార్కింగ్ ప్లేస్ లు చూపించకుండా అనధికార ప్రాంతాలని తెలియజేస్తూ అధికారులు విచ్చలవిడిగా డ్రైవర్లను వాహనదారులు పీల్చిపిప్పి



చేస్తున్నారు. ఆర్టిఏ ఛార్జీలను అదుపులో పెట్టాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రతి రవాణా కార్మికుడికి కనీస వేతనం 25,000 ఇవ్వాలని తదితర డిమాండ్లతో మార్చి 28, 29 తేదీల్లో సమ్మె నిర్వహించడం జరుగుతుంది. సమ్మె జిల్లాలోని అన్ని రకాల రవాణా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పున్నం రవి, అడ్డా అధ్యక్షులు కిషోర్, ప్రధాన కార్యదర్శి, అజ్జు భాయ్, కోశాధికారి, లక్ష్మణ్ .వైస్ ప్రెసిడెంట్, చిరంజీవి గుండవేణి నరేష్, అంతగిరి మహిపాల్, పొత్తూరి భాస్కర్, శ్రీను, పి. కుమార్, పి.రాజు, రమేష్, కరుణాకర్ 40 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులను ఆదుకోవాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో దీక్ష

**మెట్ పల్లి మార్చి 02 (ప్రజామంటలు):** మెట్పల్లి పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన వీధి వ్యాపారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ఆదేశాల మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం రెండవ రోజు దీక్ష నిర్వహించారు. ఇటీవల మెట్




పల్లి పట్టణంలోని జాతీయ రహదారి గుండా ఏర్పాటు చేసిన వీధి వ్యాపార దుకాణాలను, తోపుడు బండ్లను తొలగించాలని మున్సిపల్ అధికారులు, పోలీసులు ఆదేశాలు జారీ చేయడంతో పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులు ఆందోళన చెంది మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములును కలిసి తమ సమస్యను విన్నవించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు దీక్షకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పట్టణంలో వీధి వ్యాపారులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఈ వ్యాపారాలు నిర్వహించే వారిలో నిరుపేదలు ఉన్నారు. అర్థంతరంగా వీరిని రోడ్లపై నుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేయడం వల్ల వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. వ్యాపారాలు లేక ఇబ్బందులు పడతారని తెలిపారు. వారి వ్యాపారాలను తొలగించక ముందే ప్రత్యామ్నాయాలు చూపించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉంటుందని వీధి వ్యాపారాలను తొలగించాలని అనడం సరికాదని తెలిపారు. ఈ దీక్షలో ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా, నాయకులు ఆయుబ్ రాంబాబు, పొట్ట గోపి, మొహమ్మద్ రైస్, మహమ్మద్ అజారుద్దీన్, పెంట ప్రణయ్, కంతి హరి, వంగ వేణు, సల్మాన్, ముజ్జు, ఆసిఫ్, సమీర్, గణేష్, అజర్, రజాక్, వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీసిన హీరో మోహన్ బాబు

**భేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**చిగురుమామిడి మార్చి 02 (ప్రజామంటలు):** కోహెడ మండలంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నాయి సోదరుడైన నాగ శ్రీనివాస్ ను సినిమా హీరో మోహన్ బాబు, మంచు విష్ణు అసభ్య పదజాలంతో కులం పేరుతో నాయి సోదరుడిని దూషించి నందున మంచు విష్ణు నాయి సోదరుడు నాగ శ్రీనివాస్ కు క్షమాపణ చెప్పాలని కోహెడ మండలం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఇకపై నాయిబ్రాహ్మణుల పై ఎవరైనా అసభ్య పదజాలం వాడినచో ఊరుకునేది లేదని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో కోహెడ మండల్ ప్రెసిడెంట్ సంగేమ్ శ్రీనివాస్, సెక్రటరీ సింగిరాల



శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ నాగవేల్లి శ్రీరామ్, కోహెడ టౌన్ గౌరవ అధ్యక్షులు శ్రావణపిల్లి కనకయ్య, అధ్యక్షులు శ్రావణపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సురేష్, నాగవేల్లి శంకర్, తుమ్మ శ్రీధర్ గడ్డం మహేష్, సాగర్ కుడిమెల్లి రాజు, శాంతి కుమార్, రాజేష్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి కొప్పుల

**ధర్మపురి మార్చి 02 (ప్రజామంటలు):** ధర్మపురి మంత్రి క్యాంపు కార్యాలయంలో ధర్మపురి మండలానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13 మంది లబ్ధిదారులకు 8,48,000 లక్షల విలువగల చెక్కులను మరియు బుగ్గారం మండలానికి 11 మంది లబ్ధిదారుల కు 7,62,500 విలువ గల చెక్కుల ను పంపిణీ చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....అనేక మంది పేద ప్రజలు డబ్బులు లేక ఆస్పత్రుల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం వారిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద పేద ప్రజల ప్రాణాలను రక్షిస్తుంది. ధర్మపురి నియోజకవర్గంలో ఎంతో మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంగా మారిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జెడ్పీటీసి బత్తిని అరుణ, బుగ్గారం జెడ్పీటీసీ బాదినేని రాజేందర్, మాజీ ఏఎంసి అయ్యోరి రాజేష్, వైస్ యం.పి.పి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతరలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి డా. జె.ఎన్. వెంకట్

**మల్లాపూర్ మార్చి 02 (ప్రజామంటలు):** వేంపల్లి పురాతన శివాలయ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ జె.ఎన్. వెంకట్ గుడి పునర్నిర్మాణం కోసం సహాయం చేస్తా అని చెప్పారు. బిజెపి యువ నాయకుడు పుదరి నిశాంత్ కార్తికేయ ఈ సందర్భంగా నర్సింగం స్పోర్ట్స్ క్లబ్ కి నాలుగు బ్యాట్స్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.... యువకులు అందరూ ఉత్సహంగా



నూతన ఆలోచనతో దేశ అభివృద్ధిలో భాగం కావాలి. క్రీడాకారులు ఉత్సాహంగా ఉండు మన ఊరు పేరును దేశంలో నిలిపే విధంగా ఉండాలి అని చెప్పారు. నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుంచి గుడికి ఒక్క కల్యాణ మండపం వచ్చేలా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ, బీజేపీ మండల ఉపాధ్యక్షులు శ్రీధర్ యాదవ్, దివాకర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బైన ప్రశాంత్, బీజేపీ మల్లాపూర్ పట్టణ అధ్యక్షులు లవంగ శివ కుమార్, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి వేముల నరేష్, బండి స్వామి, శంకర్, రాజేశం, రాజు, సతీష్, ఆర్మూర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి స్కూల్ను సీజ్ చేయాలి

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని వైష్ణవి పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుందని, సీజ్ చేయాలని ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షుడు ధర్మభిక్షం కలక్టరేట్ కార్యాలయంలో పరిపాలన అధికారి అంసురికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షము మాట్లాడుతూ.... వైష్ణవి పాఠశాలకు కొత్తగా నిర్మించిన బిల్డింగ్ పర్మిషన్ లేదని, ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే పెద్ద సమస్యనే వస్తుందని, ప్రస్తుతం ఫైర్ అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేదని అన్నారు. ఎలాంటి పేర్లు మార్పిడి లేకుండానే శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, కాలేజి



యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. కార్పొరేట్ ధీటుగా ఫీజులు వసూలు చేస్తూ పేద తరగతి సామాన్య కుటుంబాలకు ఇబ్బంది కల్గిస్తున్నారని అన్నారు. గతంలో డి.ఇ.ఒ. విచారణ జరిపి పాఠశాల లేదని తేల్చిన ప్రస్తుతం శ్రీ చైతన్య స్కూల్ అని చెప్పి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వెంటనే అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకొని స్కూల్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, నాయకులు లవ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు విష్ణు పాల్గొన్నారు.

### పగలు లేదు..రాత్రి లేదు

## ప్రజాసేవే ఆయన లక్ష్యం

**కరీంనగర్ మార్చి 02 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ ప్రజలకు సూచించారు. సూర్యుడు సైతం ఉదయించక ముందే మానకొండూర్



నియోజకవర్గం లోని తిమ్మాపూర్ మండలంలో ఉదయం 6-00 గంటలకు మొదలైన పర్యటనలో భాగంగా నుస్తులాపూర్, ఇంది రానగర్, గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. కళ్యాణలక్ష్మి చెక్కులనుమరియు వైద్య ఖర్చుల కోసం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు రసమయి స్వయంగా వెళ్లి అందజేశారు. అదేవిధంగా సిసి రోడ్లను ప్రారంభించారు. నుస్తులాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో పర్యటించి ప్రజలతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణా రాష్ట్ర సాధకులు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇఫ్ కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్, ఇందిరానగర్ సర్పంచ్ కాటిక వినోద రాజమౌళి, యంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి, మండల పరిషత్ కో-అప్షన్ సభ్యులు సయ్యద్ తాజోద్దీన్, ఉప సర్పంచులు బేతి శ్రీనివాస్ రెడ్డి, దామ అనురాధ కుమార్, వార్డు సభ్యులు, కో అప్షన్ సభ్యులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మండల స్థాయి అధికారులు మండల ప్రజా ప్రతినిధులు మండల తెరాసపార్టి నాయకులు, ఇరు గ్రామాల ప్రజలు పాల్గోన్నారు.

# విద్యారంగంలో పెనుమార్పులు చేపడతాం

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలోనూ నెంబర్ వన్ స్థానంలో ఉందని ప్రస్తుతం విద్య రంగాన్ని బలోపేతం చేయాలన్న ధృడ సంకల్పంతో అత్యంత ప్రాధాన్యతనిస్తూ దేశంలో గొప్ప స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం పాలకుర్తిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి మండల మనఊరు- మనబడి ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని, దేవరుప్పుల మండలం రామరాజు పల్లి పాఠశాలలో మంత్రి 'మన ఊరు-మన బడి' ప్రణాళిక సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల లోనూ ముందంజలో ఉందని విద్యకి ప్రాధాన్యతనిచ్చి మరింత ఉన్నత స్థానం కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతో 7400 కోట్లు కేవలం విద్య పైనే ఖర్చు పెడుతూ గ్రామాలను అభివృద్ధి పరుస్తున్న మన్నారు. తొలివిడతగా జిల్లాలోని మొత్తం 508 పాఠశాలల్లో 35శాతం గా 176 పాఠశాలలను ఎంపిక చేసామని ఆ యా పాఠశాలలను కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన బోధన కు చర్యలు తీసుకుంటామన్నారు.

పాలకుర్తి లో 24, కొడకండ్లలో 11, దేవరుప్పుల లో18 పాఠశాలలను మొదటి విడతలో 12 అంశాలతో చేపట్టి అభివృద్ధి పరుస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టి కృషితో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రణాళికా పరంగా చేపట్టి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలి అన్నారు. ముఖ్యంగా దాతల సహకారం కోరాలని, పూర్వ విద్యార్థులతోను యువజన, మహిళ సంఘాలతోను, సీనియర్ సిటిజన్ లతోను అంచెలంచెలుగా గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, వేలల్లో విరాళం లకు దాతల పేర్లు బోర్డ్ పై వ్రాయించాలని, లక్షల్లో ఇస్తే తరగతి గదులు పేర్లు పెట్టాలని తెలియజేసారు. తద్వారా తమ గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలనే స్ఫూర్తి కలుగుతుందని, గొప్పఉద్దేశంతో తప్పనిసరిగా దాతలు మరింతగా ముందుకు వస్తారని, ఆ దిశగా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు పాఠశాల అభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరిస్తూ పాఠశాలలో చేరే



విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు పోటీ తత్వం నెలకొల్పి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్స్, మరుగుదొడ్లు, నీటి సౌకర్యాలు వంటి మౌలికవసతుల సదుపాయాలను తప్పనిసరిగా కల్పించాలన్నారు. పాఠశాలల్లో క్రీడలకు గ్రౌండ్ ఏర్పాటు చేయాలని పండ్ల మొక్కలు పూల మొక్కలు నాటి చక్కని వాతావరణాన్ని కల్పించాలన్నారు. దాతల విరాళాలు బట్టి కోటికి పైగా ఇస్తే పాఠశాలకే వారి పేరు పెట్టా లన్నారు. ప్రజా ప్రతినిధులు గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి యువజన సంఘాలు, పూర్వ విద్యార్థులు, దాతలను సమావేశపరచాలని గ్రామ అభివృద్ధి పై చర్చించి సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. బాల వికాస సంస్థ చైర్మన్ శౌ రెడ్డి సూచించినట్లుగా విద్య రంగం పుంజుకునేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేట్ స్థాయిలో సైన్స్ ల్యాబ్ లు డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజా ప్రతినిధులు పలువురు ముందుకు వచ్చి తనవంతుగా లక్ష రూపాయలను తాను చదువుకున్న పాఠశాలకు విరాళంగా ఇస్తున్నానని ప్రకటించడంతో మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇదే తరహాలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు సమాజంలో మన బాధ్యత కూడా ఉందనే విషయం ఈ సందర్భంగా ప్రజలకు తెలుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులు ఉంటారని నాణ్యమైన విద్య అందుతుందని ప్రైవేటు పాఠశాలల్లో ప్లే గ్రౌండ్ కూడా ఉండవని ప్రజలు ఈ విషయం తెలుసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యలో సాంకేతిక పరంగా కూడా మార్పులు తెస్తామని విద్యా వ్యవస్థను పటిష్ఠ పరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం రామరాజుపల్లి గ్రామంలో పర్యటిస్తూ ప్రజల కోరిక మేరకు వనపర్తి వరకు రోడ్డు మంజూరు చేస్తామని, మసీదు పనులు ప్రారంభిస్తామని,సింగరాజుపల్లి, నీర్మాల,రామరాజుపల్లి గ్రామాలలో డివైడర్ లకు లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు భాస్కర్, అబ్దుల్ హమీద్, జడ్పి సి.ఈ.ఓ.విజయలక్ష్మి, దేవరుప్పుల జడ్పిటిసి భార్గవి పాలకుర్తి, కొడకండ్ల దేవరుప్పుల ఎంపిపి లు నల్లా నాగిరెడ్డి, జ్యోతి, సావిత్రమ్మ దేవరుప్పుల ఎంపిటిసి కల్యాణి, డి.ఆర్.డి.ఓ. రాంరెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్ రావు, డి.సి.సి.బి. అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, విద్యాశాఖ అధికారి రాము, పంచాయతీ అధికారి రంగాచారి, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, ఎంపిటిసిలు, స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్లు, బాల వికాస సంస్థ చైర్మన్ శౌ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## "ఈశ్వరునికి జగదీశ్వరుని స్వరాభిషేకం"

### లాస్య అకాడమీ నృత్యోత్సవాలు

**జగిత్యాల మార్చ్ 02 (ప్రజామంటలు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళ వారం రాత్రి జగిత్యాల పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీ మడె లేశ్వర స్వామి ఆలయంలో "ఈశ్వరునికి జగదీశ్వరుని స్వరాభిషేకం" లక్కీ మ్యూజిక్ అకాడమీ, లాస్య డాన్స్ అకాడమీ వారి సమర్పణలో మడెలే ఆలయ బాధ్యులు, పలు సంస్థల సహకారంతో గాయనీ గాయకులు ప్రముఖ (టీవీ గాయని) లలిత ప్రసాద్, డాక్టర్ గుండి జగదీశ్వర్ (తెలంగాణ రత్న, జాతీయ అవార్డు గ్రహీత) పరమశివుని కీర్తనలతో శ్రోతలను రంజింపజేశారు. లాస్య డాన్స్ అకాడమీ నృత్య గురువు గుండి యమున శిష్యులు చిన్నారులు చేసిన భక్తి సంగీత నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. "జగములను నడిపించు జనయిత్రీ" జనులను కరుణించు జగద్ధాత్రి," "నాగభూషనునికి షోడశోపచార ములు" అనే కీర్తనలు లలిత ప్రసాద్ గానం చేసి మంత్ర ముగ్దులను చేయగా,డాక్టర్ గుండి జగదీశ్ శర్మ గానం చేసిన నీలకంధరా దేవా అనే కీర్తన భక్తులను శ్రోతలను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లి నట్లయింది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ఆసాంతం కీర్తనలను విని ఆనందించారు.శ్రీ మడెలేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ల బృందం జ్ఞాపకాలు,శాలువాలతో కళాబృందాన్ని సత్కరించారు. ఇదిలావుండగా కీబోర్డ్ సాయి, తబల సతీష్, రిథమ్ ప్యాడ్ స్వరాజ్ తదితరులు స్వరాభిషేకంనకు వాద్య సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్, కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, తదితరులు పాల్గొని కళాకారులను అభినందించారు.

## తెలంగాణ జన సమితి పార్టీ 2వ ప్లీనరీని విజయవంతం చేయండి

### - కన్వీనర్ పల్లె వినయ్ కుమార్

**హైదారాబాద్ మార్చ్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ జన సమితి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్లీనరీ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ జన సమితి పార్టీ రెండవ ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పల్లె వినయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.వి. రంగారెడ్డి, ధారా సత్యం లు కోరారు. ఈ సందర్భంగా కొత్తపేట చౌరస్తా వద్ద



తెలంగాణ జన సమితి ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ లో నిరంకుశ దొరల ప్రభుత్వం రాజ్యమేలుతోంది అని విద్యార్థి, నిరుద్యోగ సమస్యపై, ఉద్యోగుల సమస్యలపై తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్లీనరీలో చర్చించనున్నట్లు, ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను అభినందిస్తూ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ, ప్రజా ఆకాంక్ష అనుగుణంగా తెలంగాణ జన సమితి పార్టీ పనిచేస్తుందని ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమ పోరాట కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు, బి. మధుసూధన్, గోదాల వెంకట్ రెడ్డి, యస్వీ రాములు, డేవిడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా మహిళా జన సమితి నాయకురాలు, సరిత, సూర్యకుమారి, యువజన సమితి రాష్ట్ర కో ఆర్డినేటర్ కొత్త రవి, జిల్లా అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

### సంక్షేమశాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి మార్చి 02 (ప్రజామంటలు):** మార్చి 14 నుండి 26 వరకు నిర్వహించనున్న శ్రీలక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్స వాలను సమన్వయంతో విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమశాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రవి అధ్యక్షతన, దేవస్థానం ఈఓ శ్రీనివాస్ ఇందుకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులతో నిర్వహించిన జాతర సమన్వయ సమావేశంలో మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ%౫ా%. ధర్మపురి బ్రహ్మోత్స వాలకు వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఇబ్బందులు కలుగకుండా, సమస్యలను అధిగమిస్తు, గత అనుభవాల ఆధారంగా పని చేయాలని సూచించారు. గోదావరి నదిలో నిలువ నీటి వల్ల స్నానాదులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రాత్రులు నిద్రచేసే భక్తుల కొరకు ఫంక్షన్ హాల్, సత్రాలు, బ్రాహ్మణ, ఆర్యవైశ్య సంఘాలను వినియోగించుకోవాలని సూచించారు. వేసవికాలం మొదలవుతున్నందున భక్తులకు మంచి నీరు, మినరల్ వాటర్, మజ్జిగ ప్యాకెట్లు, భోజన ఏర్పాట్లు చేస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తూ బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఆర్వో ప్లాంట్ ను వినియోగించు కోవాలని సూచించారు. కళ్యాణానికి మంత్రులు , ప్రముఖులు రావడం సెంటిమెంట్ గా ఉందని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ దీపాలు, నిరంతర సరఫరా, పారిశుధ్య



సక్రమ నిర్వహణ కొరకు పారిశుధ్య అదనపు సిబ్బందిని నియమించాలని, రైస్ మిల్లర్లు, వర్తక వ్యాపార సంఘాల వారు ఏటా అన్నదానం నిర్వహిస్తున్న సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ఏడు కూడా అవసరమైన సహకారాలను అందించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ గుగులోత్ రవి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సాఫీగా జరిగేలా అన్నిశాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచిం చారు. శాఖల వారిగా చేయవలసిన కార్యక్ర మాలను మరింత ఉత్సహంగా, వైభవంగా నిర్వహించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో గుర్తించిన లోటుపాట్ల పై అధికారులు సమిష్టిగా చర్చించి తిరిగి పునరావృతం కాకుండా నిర్వహించాలని సూచించారు. మంత్రి ఈశ్వర్, ఆహూతులు, బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కర పత్రాలు ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ సిందుశర్మ, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, అదనపు ఎస్పీ రూపేష్, ఆర్.డి.ఓ. జగిత్యాల మాధురి, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు జెడ్పీటీసీలు అరుణ, రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేష్, వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు యజమానులు, వర్తక , వ్యాపార సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సేవకులు, నాయకులు, పాల్గొన్నారు.

### రైతు ద్రోహి, దొంగ నాయకుని పేరును ప్రజల్లో చెప్పిన వారికి

# ఒక రూ.1 లక్ష బహుమతి : కొమిరెడ్డి రాములు



**మెట్‌పల్లి మార్చి 02 (ప్రజామంటలు):** కొమిరెడ్డి రాములు మరియు కొమిరెడ్డి జ్యోతక్క మాజీ ఎమ్మెల్యే ల ఆదేశాలనుసారం కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో గడిచిన రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన చెరకు రైతుల కోసం సుమారు 300 రోజులకు పైగా నిజాం షుగర్ ఫ్యాక్టర్ ని పునః ప్రారంబించాలని రిలే నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ...ఏదైతే ఈ నెల 3వ తేదీ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ముత్యంపెట్ నుండి నిజామాబాద్ వరకు రైతులు పసుపు పంటకు 15000 రుపాయలు మద్దతు ధర ఇవ్వాలని మరియు నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవాలని రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా రైతులు అందరూ ఏకమై చేస్తున్న పాదయాత్ర కు కొమిరెడ్డి రాములు, కొమిరెడ్డి జ్యోతిక్క, మాజీ ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. అదే విదంగా రైతు లకు ఎల్లపుడు మద్దతు గా ఉండి రైతుల పక్షాన పోరాడుతూ ఉంటామన్నారు. గతంలో కొమిరెడ్డి జ్యోతమ్మ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చక్కెర ఫ్యాక్టరీని అమ్మే/మూసివేసే ధైర్యం చేయని ప్రభుత్వం. తర్వాత చక్కెర ఫ్యాక్టరీ మూసివేయలా/నడుపాలా? అన్న అంశాల కోసం ఒక కమిటీ ఏర్పాటు చేస్తే అట్టి కమిటీలో ఒక దొంగ నాయకుడి అసత్య నివేదిక ఇవ్వటం ద్వారా తప్పుడు నిర్ణయంతో నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూసివేతకు గురైన సంగతి ప్రజలు గుర్తు చేసుకొని అట్టి రైతు ద్రోహి అయిన దొంగ నాయకుని పేరును ప్రజల్లో చెప్పిన వారికి ఒక లక్ష రూపాయలు బహుమతిగా ఇస్తానని అన్నారు.

## రాజ్యాంగాన్ని అవమానపర్చిన కెసిఆర్ రాజీనామా చేయాలి

### - ఆరుట్ల దశమంత రెడ్డి

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** రాజ్యాంగ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న సిఎం కెసిఆర్ బేషరతుగా రాజీనామా చేయాలని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో సాంప్రదాయబద్ధంగా గవర్నర్ ప్రసంగం అనంతరం సమావేశాలు



జరగాలి కానీ దేశంలో ఎక్కడా లేని విధంగా రాజ్యాంగ విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. గవర్నర్ స్థానంలో ఉన్న మహిళా గవర్నర్ ను ఆహ్వానించకుండా అవమానించి యావత్ మహిళా లోకాన్ని ఆడపడుచులను అగౌరవపరిచిన సీఎం కేసీఆర్ మహిళలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమాన పర్చడం యావత్ భారత జాతిని అవమానించడమే అని అన్నారు. ముఖ్య మంత్రికి ప్రధాని, గవర్నర్ పై గౌరవం లేదని, యావత్ తెలంగాణ ప్రజలపై అసలు గౌరవం లేని వ్యక్తి ని గద్దె దింపి సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ మున్సిపల్ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ శివరాజ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ జిల్లా నాయకులు కొంతం శ్రీనివాస్ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేవర ఎల్లయ్య జిల్లా అధికార ప్రతినిధి వెంకట్ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోట వినోద్ యువ మోర్చా నియోజకవర్గం ఇంచార్జి నవీన్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ ఎంఐఎం

### జగిత్యాల ఎంఐఎం అధ్యక్షుడు యూనిస్ నదీమ్

### ఎంఐఎం ఆవిర్భావ వేడుకలు

**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** బడుగు బలహీన వర్గాల పార్టీ ఎంఐఎం అని ఎంఐఎం అధ్యక్షుడు యూనిస్ నదీమ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎంఐఎం ఆవిర్భావ వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నాలుగో వార్డులో వార్డు అధ్యక్షుడు షేక్ వాజీద్ అహ్మద్, ఇస్లాం పురం లో కౌన్సిలర్ రజి ఉద్దీన్, సుతారిపేట్ లో వార్డు అధ్యక్షుడు ఖాజా అమీర్ నౌమన్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించగా ఎంఐఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనిస్ నదిమ్ మాట్లాడుతూ.... గత 64 ఏళ్ళ క్రితం బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని కోరుతూ నవాబ్ మహమూద్ నవాజ్ ఖాన్ పార్టీని స్థాపించారన్నారు. ప్రస్తుతం తెలంగాణలోనే కాకుండా మహారాష్ట్ర, బీహార్, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఎంఐఎం పార్టీని ఎంఐఎం జాతీయ అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ బలోపేతం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని ఆయా రాష్ట్రాల్లో గల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. జగిత్యాలలో ఇద్దరు ఎంఐఎం కౌన్సిలర్లు గెలిచి మునిసిపల్ లో ప్రాతినిధ్యం వహిస్తున్నారని, గత 30 ఏళ్లుగా మైనార్టీలకు కేటాయించే వైస్ చైర్మన్ పదవిని సైతం ఈసారి మైనార్టీలకు కేటాయించలేదని విమర్శించారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో జగిత్యాలలో అత్యధిక స్థానాలు గెలిచి జగిత్యాల మునిసిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో జగిత్యాల పట్టణంతోపాటు జిల్లాలోని ఆయా మండలాల్లో ఎంఐఎం పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎంఐఎం కార్యదర్శి ఖాజా అఫ్జల్ మోహిఉద్దీన్, నాయకులు ఎంఏ బారి, సుమేర్ ఉద్దీన్ ఆజాద్, శానవాజ్, సలీమ్, షాహు, అజహార్, మొయిజ్, సమీర్, జిదన్, సమీర్, ఎంఐఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజధాని కీవ్

# బాంబులతో దద్దరిల్లుతోంది

### అందుకే సేఫ్ ప్లేస్‌కు వెళ్తున్నాం

### సికింద్రాబాద్‌కు చెందిన స్టూడెంట్ అనీలా

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** ఉక్రేయిన్ దేశ రాజధాని కీవ్ లో పరిస్థితి పూర్తి భయానకంగా ఉందని, ఎప్పుడు ఏ మిస్సైల్ వచ్చి పడుతుందో తెలియని దుస్థితి నెలకొందని, ఉక్రేయిన్ లో చిక్కుకుపోయిన సికింద్రాబాద్ కు చెందిన మెడిసన్ స్టూడెంట్ అనీలా పేర్కొన్నారు. బుధవారం ఆన్ లైన్ లో మాట్లాడుతూ..నిన్న కర్కివ్ లో కర్నాటక కు చెందిన నవీన్ అనే మెడిసన్ స్టూడెంట్ పుడ్డు కోసం మాల్కు వెళ్ళగా , అక్కడి మిస్సైల్ దాడిలో ప్రాణాలు కొల్పోయడని పేర్కొంది. రోజు, రోజుకి రాజధాని కీవ్ లో పరిస్థితి చేయి దాటి పోతుందని, బాంబులతో దద్దరిల్లిపోతుందని, దాంతో తాము 20 మంది ఇండియన్ స్టూడెంట్స్ కలిసి 800 కిమీ దూరంలోని హంగేరీ బార్డర్ వద్ద గల సిటీకి వెళ్ళున్నాం. ముందుగా ట్రయిన్ లో తర్వాత కొద్ది దూరం బస్సులో జర్నీ చేస్తున్నామని పేర్కొన్నారు. సేఫ్ గా అక్కడ కొద్ది రోజులుండి, పరిస్థితులు చక్కబడ్డాక, హంగేరి వెళ్ళి అక్కడి నుంచి ఇండియాకు వస్తామని పేర్కొన్నారు. తమ కూతురు అనీలా అక్కడ ఎలా ఉందోనని ఇక్కడ ఆమె ప్యారెంట్స్ శాంతి, మనోహార్ బాబు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టి ఇండియన్ స్టూడెంట్స్ను వెనక్కి తీసుకురావాలని కోరుతున్నారు. ఉక్రేయిన్ లోని అన్ని బార్డర్ లకు భారత ప్రభుత్వం ఎక్కువ సంఖ్యలో విమానాలు పంపాలని వారు విజ్ఞప్తి చేశారు.



తల్లి శాంతితో అనీలా ( ఫైల్ )

# దళితులపై.. అగ్రవర్ణాల ఆధిపత్యం..

### దుంపేటలో రాజుకున్న కులం కుంపటి

**కథలాపూర్ మార్చి 02 (ప్రజామంటలు):** కులం అనే శబ్దం.. యముని దున్న గిత్తల చప్పుడై.. కథలాపూర్ మండలంలో వినిపిస్తోంది. దళిత సామాజిక వర్గంపై అగ్రవర్ణ వర్గం ఆధిపత్య ప్రతాపం చూపిస్తోంది. కులాలతో అడ్డు గోడలు కట్టకు. కులం ముసుగులో మానవత్వం మరువకు. హృదయ ద్వారాలు తెరిచి చూడు. అన్నమాట ఈ నేటి తరం. కానీ కులం కుంపటికి ద్వారాలు తెరుస్తుంది దుంపెట గ్రామం. దుంపేట గ్రామంలో వి.డి.సి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన శివరాత్రి ఉత్సవాల్లో జరిగిన ఘటన కులం కుంపటి రాజుకునేలా చేసింది. దుంపెటలో వి.డి.సి ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేస్తున్న దళిత సామాజిక వర్గానికి చెందిన ఓ యువకున్ని అగ్రవర్ణ కులానికి చెందిన ఓ కుల పిశాచి చేసిన వాఖ్యలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా పెద్ద దుమారమే రేగుతోంది. భోజన సమయంలో కుల పిశాచులు చేసిన వాఖ్యలు కులాల మధ్య ఐకమత్యాన్ని చెడగొట్టి వివాదాలకు తెరలేపారు. అయితే ఈ కులం కుంపటి గత కొద్ది రోజులుగా కురుస్తున్న వానలా గ్రామంలో ప్రతి ఉత్సవాల్లో దళితులను వివక్షకు గురిచేస్తుందని కొందరి నోట వినిపిస్తున్న మాట. కులం వివక్షతతో దూషించిన అగ్రవర్ణ కుల పిశాచిపై చట్ట పరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసుకోవాలని కోరుతూ దుంపేట గ్రామ దళిత సామాజికులు స్టేషన్లో పిర్యాదు చేశారు. భారత ప్రజాస్వామ్యం పుస్తకాల పురిట్లోనే చచ్చిపోయింది అనడానికి ఇదొక ఉదాహరణగా నిలుస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టి శాంతిభద్రతల సమస్య తలెత్తేందుకు కొందరు కుల పిశాచులు కారణమవుతున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com